పందొమ్మిదవ ప్రకరణము.

అట్లు సమస్తసైన్యమును శత్రువులచే వధింపఁబడుటయుఁ దన కపారనష్టము సంభవించుటయుఁ బద్మినీదేవి చేజారకుండుటయుఁ జూచి చక్రవర్తి రణరంగము విడిచి సత్వరముగ భద్రగజముపై నెక్కి తన కాపత్కాలమున సహాయమొనర్చిన నాజరుజంగును వేనోళ్ల నుతియించుచు నాతనినిగూడ నేనుఁగుపై నెక్కించుకొని దీనుఁడై ఢిల్లీనగరమునకుఁ బ్రయాణమయ్యెను. శిబిరము ననుసరించివచ్చిన స్త్రీజనమెల్ల నాక్రందనధ్వనులతోఁ బరుగెత్త నారంభించినపుడు వారివారి భర్తలు వారికి సహాయముగఁబోయి వారి కపాయము వాటిల్లకుండఁ జేసిరి చంద్రసేనుఁడు యుద్ధము జరుగుచున్నంతవఱకును రంగస్థలమును బాసి చనక చక్రవర్తి సైన్యములు పఱచిన వెనుక జయాశవీడి శిబిరమునకుఁ జని భార్యను గనుఁగొని హేమలతతోఁగూడఁ బ్రయాణమై వెడలుమని యానతిచ్చెను హేమలత వారి గుడారమున లేదని భార్య యెఱిఁగింపఁ గొంతసేపు చంద్రసేనుఁడు బాలికకొఱకు వెదకి యామెను గనలేక తుదకు విసిగి హేమలతను మహమ్మదీయులో, శత్రువులో యెవరో తీసికొనిపోయి యుందురని నిశ్చయించి కొంచెము విచారించి తన రాజువెంటఁ దా నరిగెను. మదనసింగు పిన్నతండ్రియవస్థ యెట్లున్నదో యని త్వరితగతి నావంకకు వచ్చెనుగాని యానడుమనే భీమసింగు ప్రతాపసింగు నిమిత్తము మనుష్యులనంపి వెదకి యాతనిఁ దోడ్కొనిరమ్మని వారి కానతిచ్చియుండునఁ గాయమునిండ గాయములతోనున్న యమ్మహాశూరశిఖామణిని వారు భీమసింగుగారిదగ్గఱకుఁ దీసికొనివచ్చిరి భీమసింగును వాని స్థితినిబట్టి యతఁడు జీవించుట దుర్ఘటమని యెంచినను ప్రాణములున్నంతవఱకు మనుష్యప్రయత్నముల మానుట యనుచితమగుటచే వ్రణవైద్యుని కాతని నప్పగించి, తన మందిరమునకుం గొనిపోవ నియమించెను పిన్నతండ్రి భీమసింగువద్ద సురక్షితుఁడైయున్న వార్త మదనసింగు విని గాయములు తగిలి ప్రాణములతో యుద్ధభూమిని బడియున్న తన యాప్తులగు రసపుత్రుల కౌషధమిప్పించి బ్రతికింపఁదలంచి కొందఱు రాజపుత్రులతో యుద్ధభూమిని సంచరించుచుండెను రహిమానుఖాను ప్రాణభీతిచే ఖడ్గమును దాఁచి యంతఃపురస్త్రీవలె నొక పల్లకిలో యుద్ధము ముగియువఱకుఁ గూర్చుండి తన సైన్యమును శత్రుసైన్యమును యుద్ధభూమిని విడిచిన తరువాతఁ బల్లకి తలుపులు తెఱచి బైటకువచ్చి మెల్లఁగా నడుచుచుండెను. అతఁ డట్లు పోవుచుండ నతని యదృష్టహీనతచే మార్గమున మదనసిం గెదురుపడెను. అతనిఁ జూచినతోడనె ఖానుసాహేబుగారు మీఁది ప్రాణములు మీఁదనె పోవ జీవచ్ఛవమువలె నిలువఁబడి

తనకు మరణ మతనిచేతఁ దప్పదని శూరుని చావుఁ జచ్చుట కిష్టముగలుగ ఖడ్గమును జేతఁబట్టుకొని మదనసింగుపైఁబడ నరిగెను. మదనసింగతని యేటుఁ దప్పించుకొని మ్లేచ్ఛ సేనానాయకుఁ డుక్కుదక్కి నేలవ్రాలున ట్లొకదెబ్బ కొట్టెను బాటసారులను దోఁపించిన పాతకమును స్త్రీలకు జేఁటఁబెట్టిన దోషమును నిరపరాధులపైఁ జక్రవర్తి కాగ్రహముఁ గలిగించిన క్రౌర్యమును వాని కా సమయమున జ్ఞప్తికిరా నతఁడు మనఃక్లేశమునొంది తుదకు మహమ్మదువారిని సర్వేశ్వరుఁడైన యల్లాను దలఁచుకొని మక్కావైపు మొగముఁ ద్రిప్పి ప్రాణము విడిచెను. తన మిత్రులకు మందు మాకు లిప్పించి తగినవారి నుపచారమునకు నియమించి మదనసింగు ప్రొద్దుఁజూచి రెండుజాము లైనదని తెలిసికొని గృహాభిముఖుఁడై యరుగుచుండ నతనివెనుక నొక మనుష్య విగ్రహమువచ్చి వీపుపైఁ జేయివైచి యాకస్మికముగ నతని నాపెను మదనసిం గులికిపడి తిరిగిచూచి తన యెదుటఁ బదునాలువత్సరముల ప్రాయముగల యొక బాలకునిఁజూచి యాశ్చర్యపడి నీవెవ్వఁడవని యడిగెను "నాపేరు కుమారసింగు. నేను రాజపుత్రుఁడను." అని యాతఁ డుత్తరమిచ్చెను. అంతట వారిట్లుమాటాడిరి.

మద— నీవీరాత్రి యెందుండి యిటువచ్చుచున్నావు? నీచరిత్రమును గొంత చెప్పుము.

కుమా—అయ్యా! నేనీవఱకు చక్రవర్తికొలువుననుంటిని. పాలిగ్రామమున నున్న నారాయణసింగు మా తాత; హేమలత నా చెల్లెలు, మేము చాలకాలము క్రిందట వియోగమునొందినాము. మాతండ్రి మా చిన్నతనమునందె మృతినొందెను.

మద— ఆహాహా! నీమాటలాశ్చర్యమును గల్గించుచున్నవి. హేమలతకు నన్న యుండుట నేనిప్పుడు విన్నాను. ఆహా! నీమొగ మచ్చముగ నామె మొగము వలెనే యున్నది. హేమలత యిప్పు డెందున్నది? ఆమెనుజూచి చాలకాలమైనది. మీతాత యేమయ్యెను?

కుమా— మా హేమలతా? ఆమెయు నీ శిబిరములో వచ్చినదికాని యీ యల్లరిలో నెటకో పోయియుండును. ఆమె దొరకుట దుర్లభమని నాకుఁ దోఁచుచున్నది.

మద — అయ్యో! నాకాసంగతి తెలియదయ్యెను. నేనేమిచేయుదును? నా కామె దొరకునెట్లు? దైవము నాయెడ నిర్దయుఁడైయున్నాఁడు.

కుమా—నీ కామెయందంత ప్రేమయేల? నీవామెను వివాహమాడెదవా యేమి? నీకామెపై ననురాగమున్నట్లు లామెకు నీపై నుండునా?

మద— నీవాలాగున ననుకొనఁబోకుము. ఆమెకు నాయం దనురాగమున్నది.

యాతని పైఁబడి యేడ్వనారంభించెను సువర్ణభాయి కుమారునిఁ గౌఁగిలించుకొని «నాయనగారు పోవుచున్నారు తండ్రీ" యని రోదన మారంభించెను. అంతట మదనసింగు ప్రతాపసింగు మొగముమీఁద మొగముఁబెట్టుకొని «తండ్రీ! నేను తల్లిదండ్రుల నెఱుఁగను. నీవే నన్ను గారవముతోఁ దండ్రిలేని లోపము కనఁబడకుండఁ బెంచినావు. అయ్యో! నన్ను విడిచిపోయెదవా? నాకెవరు దిక్కు? నేనింక నెట్లు జీవింతును?" అని వాపోవఁదొడఁగెను. శౌర్యరాశియగు ప్రతాపసింగు వానిని వారించి «నాయనా! నీవు రాజపుత్రుఁడవగుదువా కావా? మరణ మెన్నఁడైనఁ దప్పదుగదా. నేను వీరపురుషోచితమగు మరణము నొందుచున్నాను. దేశస్వాతంత్ర్యమునకుఁ బోరాడి మృతినొందుచున్న నన్నుఁ గూర్చి సంతోషించుటకు మారు దుఃఖించెదవేల? నీవు రాజభక్తిఁగలిగి జాగ్రత్తగ నుండుము" అని యూరార్చి భీమసింగును మహారాణా లక్ష్మణసింగునుఁ బిలిచి మదనసింగుఁ జూపి «అయ్యా! నాకును మా యన్నయగు మాధవసింగునకును నితఁడే కుమారుఁడు. ఈతని మీ కుమారునిగ నెంచుకొని లోపమును క్షమియించి రక్షించుకొనుఁడు" అని చేతిలోఁ జేయివైచి యప్పగించెను. ఇంతలో ప్రతాపసింగున కాయాసము హెచ్చఁగ నందఱును «రామ, రామ, రామ," యనుచు హరినామస్మరణ మొనర్చిరి. అప్పుడు భగవద్ధ్యానముతోఁ బ్రతాపసింగు లోకాంతరమున కరిగెను. తరువాత నమితగౌరవముతో నూరేగించి ప్రతాపునకు భీమసింగు దహనసంస్కారములు చేయించెను. మదనసింగు పిన్నతండ్రికి నుత్తరక్రియలు చేసి పితృఋణమును దీర్చుకొని, పితృవియోగమునకు హేమలతా వియోగము తోడ్పడఁ జింతిల్లుచుండ సువర్ణభాయి యెఱిఁగి కుమారునిఁజూచి «నాయనా! నీవింక వివాహమాడి యిల్లు నిలువఁబెట్టుకొమ్ము. నీ మనోనాయకయగు హేమలత యున్నచో నామెను జేకొనుము" అని పలుక నామాటలమృతసేవనమట్లు మదనసింగున కపారసౌఖ్యమును గలిగించెను. కాని హేమలత యెందును గానరా నందున నతఁడు దీర్ఘవిచారమగ్నుఁడై యానాఁడుదయమునఁ జిదానందయోగి మఠమున కరిగెను. కుమారసింగు తొలినాఁడే మఠము నుబాసి చనినట్లు చిదానంద యోగి యెఱిఁగింప మదనసింగు హేమలత జాడలు తెలియనందులకు విచారించుచు నింటికి వచ్చుచుండెను. అప్పుడు రాజవీథిలో నొకపల్లకి యాతని కంటఁబడెను. ఆ పల్లకివెంట వచ్చుచున్న యేఁబది వత్సరముల ప్రాయముగల యొక తురక మదనసింగును గుఱుతుపట్టి «మదనసింగుగారు! నిలువుండి" యని పిలువ నతఁడును నిలిచిచూచి యా మనుష్యుని నానవాలుపట్టి పేరు స్మరణకు రానందున జ్ఞప్తికిఁ దెచ్చుకొనుచుండెను. అంతట నా తురకసింగుతో «అయ్యా! మీరు నన్ను గుర్తింపఁ

ఆమె యెందున్నదో నేనెఱుఁగఁగోరుచున్నాను దయచేసి నీవు చెప్పుము ఆమె నిజముగ నీశిబిరముతో వచ్చినదా? అట్లయిన నామెకొఱకు వెదకుదము. నాతోరమ్ము.

అని మదనసింగాత్రముతోనడుగ కుమారసింగు మందహాసముతో “నీవుతొందర పడకుము తెల్లవాఱినదాఁక నోపికపట్టుము” అనిచెప్పి పాలిగ్రామమున రహిమాను ఖాను హేమలతవిషయమున జరిగించిన దౌర్జన్యమును, నారాయణసింగును జెఱసాల కంపుటయు, హేమలత గోసాయి దయవలన కల్యాణనగరమున శివప్రసాదు నింట నుండుటయు, మార్గమధ్యమున నాఖాను రహిమానుఖాను డిల్లీకిఁ దీసికొనిపోయి బలాత్కరింపఁ జూచుటయుఁ, జంద్రసేనుని దయవలన బాధావిముక్తిఁ బొంది యామె చక్రవర్తి శిబిరముతో వచ్చుటయు నాదిగాఁగల పూర్వవృత్తాంతము నెఱిఁగించెను. రహిమానుచేసిన దౌర్జన్యమును విని సింగు మిగులవిచారమునొంది హేమలతపై జాలియు ననురాగము నెక్కువకాఁగా నామెను జూతుమని కుమారసింగును వేగిర పెట్టుచు కాని యతఁ డేమియుఁ జెప్పక “నన్ను నీవే విషయమునను బ్రశ్నలువేసి బాధపెట్టకుము. రేపు నాసంగతిఁజెప్పి మాచెల్లెలిసంగతింగూడఁ బయలుపఱచెదను” అని పలుక మదనసింగూరకుండెను. ఆతని మనసున నాందోళన మధికమయ్యెను. వారిరువురును గొంతసేపు నడచి నగరమును సమీపించునప్పటికి వారికిఁ జిదానంద యోగి కనఁబడెను. యోగినిజూచి కుమారసింగు వినయముతో నమస్కరించి చేతులుజోడించి నిలువ యోగి వాని నాశీర్వదించి యానవాలుపట్టి తన బసకురమ్మని బలవంతముఁజేసెను. కుమారసింగు మదనసింగునొద్ద సెలవు గైకొని యారాత్రి యోగితో నరిగెను మదనసింగుమాత్రము కుమారసింగుమాటలయందర్థము నరయుచు నాతని ముఖవిలాసమునందు గల యాకర్షణముండుటచే ధ్యానమాపై నునుంచి యింటికరిగెను కుమారసింగారాత్రి చిదానందయోగి మఠమున భుజియించి సుఖముగా నిద్రించెను. మదనసింగింటికరుగునప్పటికిఁ గృష్ణసింగు రోదనముఁజేయుచుఁ బ్రతాపసింగు గాయములచే మరణావశిష్టుఁడై రాజమందిరమున నుండెననియు, సువర్ణబాయియు నట కరిగెననియుఁ జెప్పి యాతని నటకుఁ బొమ్మనెను. ఆమాటలు విని మదనసింగు దుఃఖభారముచే నడువఁజాలక కన్నీళ్లువిడుచుచు మెల్లమెల్లఁగా రాజాంతఃపురముఁ బ్రవేశించెను. భీమసింగు, మహారాణా లక్ష్మణసింగు, గోరాసింగు మొదలగువారందఱు మదనసింగున కెదురుగవచ్చి శత్రుజయమునకాతని బహూకరించి చిన్నతండ్రియొద్దకుఁ దోడ్కొనిపోయిరి జయసంతోషమును పితృమరణ దుఃఖమును నేకకాలమున సింగు హృదయమున జనియింప నాతఁడు లోపలికరిగి గాయములచే బాధపడుచు ధైర్యమును విడువని చిన్నతండ్రినిజూచి దుఃఖమును బట్టఁజాలక

జాలరు. నాది పాలిగ్రామము, నాపేరబ్దుల్ ఖరీము. మాలవీ పల్లకిలోనున్న యతఁడు ముసలినారాయణసింగు. ఇతని మీరాదరింపుఁడు" అని సంతోషముతోఁ బల్లకి నింటికిఁ దోడ్కొనిపోయి నారాయణసింగును సగౌరవముగ నాదరించి హేమలతకై యాతఁడు వెదకుట విని చిత్తూరునందామె లేదని చెప్పి "మీరు పాలిగ్రామమునుండి యిటకెట్లువచ్చిరో మాకుఁ దెలియఁజేయుఁడీ" యని మదనసింగడిగెను. రహిమానుఖాను దౌర్జన్యమును, దాను జెఱసాలయందుండుటయు, రహిమానునకు బదులుగవచ్చినవాఁడు తన్ను హింసించుటయు, వేటకుఁబోయినప్పుడొక వ్యాఘ్రము వానిపైఁబడి వధించుటయు, గ్రామస్థులు తన్ను విడిపించి హేమలతను వెదకించి యెందును గానకుండుటయు, చెప్పి "ఆమె చిత్తూరునందున్నదేమో యని మాలవీని సహాయముగఁ దీసికొని నేనిటకు వచ్చినాఁడను. ఈతని దయవలననే, నేనాపదనుండి బయలఁబడితిని. అవ్యవస్థుఁడైనను నీతఁడు నాకొనర్చిన యుపకారమునకు నేనీతని ఋణము నెన్ని జన్మములకైనను దీర్పఁజాలను. మా హేమలత యిందును లేదని మీరనుచున్నారుగద. అయ్యో! నేనేమిచేయుదును? ఆమె యిక్కడనుండునని గంపంత యాశతో వచ్చినాఁడను. ఇంక నే మృతినొందుట మేలుగాని జీవించుట మేలుగాదు. ఈ మాలవీ నన్ను నమ్ముకొని చక్రవర్తి రాజ్యమును బాసి చిత్తూరునఁ గాపురముండ నిశ్చయించుకొని వచ్చినాఁడు. నేనొకవేళ మృతినొందినను నీవీ మాలవీసాహేబున కుపకారముఁ జేసి యిక్కడ నుండునట్లు చేయుము" అని చెప్ప, నారాయణసింగు పలుకుల విని మదనసింగబ్దుల్ ఖరీమున కభయమిచ్చి హేమలతను వెదకించుచుండెను.

ఇరువదవ ప్రకరణము.

ఆ మఱునాఁడు మధ్యాహ్నము దర్బారు జరుగునని భీమసింగు ప్రకటించెను. రాజపుత్రులెల్ల నియమితకాలమునకు సభామంటపమునఁ గరిగి యుచితాసనములఁ గూర్చుండిరి భీమసింగును మహారాణాయును వచ్చి కొలువుదీర్చి యుద్ధమునందు వీరస్వర్గమునకుఁ జన్న శూరశిఖామణులను గూర్చి విచారము దెలిసి శరీరముల గాసింపక యుద్ధమొనర్చిన విక్రమశాలుర కనేకబహుమానములను బిరుదులను నిచ్చి, వారిని మిగుల గౌరవించిరి. అందు ముఖ్యముగ మదనసింగు సాహసధైర్యములకు రాణా మెచ్చుకొని శౌర్యనిధియగు ప్రతాపసింగు సేనానాయకత్వమునకు నాతని నియోగించిరి. రాజపుత్ర సేనానాయకత్వము నందుటకు మదనసింగు మహానందము నొందినను, నాఁడు చిత్తూరు సభామంటపమున బిన్నతండ్రి లేకుండుటయు, సభయెల్లఁ జిన్నఁ

బోవుటయు, నాతని యుద్యోగమును దాను స్వీకరించుటయు నాతనికిఁ గొంతదుఃఖము గల్గించెను. ఆ యుత్సవము దాదాపుగా ముగియునప్పటికి నలువదియేండ్ల వయస్సుగల యొక చామనచాయ మనుష్యుఁ డుత్తమ రసపుత్రులు ధరించుకొను వస్త్రాలంకారములతో సభ కరుగుదెంచి రానా యెదుట నిలిచెను. అతఁ డాగతిగ మున్నెన్నఁ డాకొలువునకు రానందున నాతని నెవ్వరు నానవాలుపట్టి తగు గౌరవము నొనర్పక విస్మయమొందుచుండ భీమసింగాతని నుచితాసనమునఁ గూర్చుండఁ బనిచెను. మదనసింగు మొదలగువా రీతని మొగము మున్నుచూచినట్లున్నదని తమలోఁ దాము గుసగుసలాడ నారంభించిరి. అప్పుడా నూతనపురుషుఁడు లేచి సభాసదులను దన వృత్తాంతమును విన నవధరింపుఁడని వేఁడుకొని యిట్లు పలికెను. ‘‘ఓ రాజపుత్రులారా! నా చరిత్ర మతిదీనమైనది. నేనొక పరువుగల రాజపుత్రవంశమునం దుదయించితిని. నా బాల్యముననే నాతల్లి మృతినొందుటచే నేను బ్రయాగలో నా మేనమామలవద్దఁ బెరిగితిని. మా కాపురము రాజస్థానమున నున్న జయపురమైనను నేను ఢిల్లీచక్రవర్తుల పాలనముక్రిందనున్న దేశములో నుండుటచే జలాలుద్దీను చక్రవర్తివద్ద సేనాధిపత్యమును గ్రహించి, యిరువదియేండ్లు దాటకముందే నేనా చక్రవర్తి యనుగ్రహమునకుఁ బాత్రుఁడనై గొప్పవాఁడనైతిని. జయపురమునందు నాతండ్రి నాతల్లి పోయినతరువాత మరల వివాహమాడి ద్వితీయభార్యయు బిడ్డలును మృతినొందుటచే వైరాగ్యముఁ గలవాఁడై ప్రయాగకువచ్చి మా మేనమామల ప్రోత్సాహముచేఁ జక్రవర్తివద్ద సైన్యాధిపత్యమును సంపాదించెను. అలాయుద్దీను దక్షిణదేశమునుండి వచ్చి జలాలుద్దీనును జంపించి తానె చక్రవర్తి కాఁదలఁచి యాకార్యమునఁ దోడ్పడుమని నన్నును నాతండ్రిని నడుగ మేము నిరాకరించితిమి. అందుచే మాపై నాగ్రహముగల్గి మాతండ్రి కనులను దన చేతికత్తితోఁ బొడిచివైచి నన్ను వధించుటకు యత్నింపఁగా నే నా మహాపదఁ దప్పించుకొని పారిపోతిని. నాభార్యయు నంతకుముందే రెండుసంవత్సరముల క్రిందటఁ బరలోకగతురాలయినందున నప్పటికి నేడెనిమిదేండ్ల వయస్సుగల నా చిన్నకుమారికను శిబిరమున విడిచి నే దేశాంతరములకు మారువేషముతో నరుగఁ బూనితిని. తురకలవలన నాకింత ద్రోహము జరుగుటచే నట్టియిన నల్లాయుద్దీనుపై హిందూరాజుల ప్రేరేపించి దండెత్తించి కసి తీర్చుకొనఁదలఁచి నేను దక్షిణహిందూదేశమునకుఁ బోయి మహారాష్ట్ర రాజగు రామదేవుని మీతోఁ గలియునట్లొడఁబఱచి వారివద్దనుండి మీకుత్తరములను గూడఁ దెచ్చితిని కాని మధురానగరమున నేనొక పాడుదేవాలయమున యోగివేషముతో నుండ రహిమానుఖాను సేవకులు నన్ను యమునానదిలోఁ బడఁద్రోసె యా కాకిత

యర్ఘ్యాసనముల నిడ వారందఱుఁ గూర్చుండిరి. మనుమరాలు కనఁబడనందులకు దుఃఖించుచున్న నారాయణసింగువద్దకుఁ జని, మదనసింగు "తాతా! మీ హేమలత వచ్చినదిసుమీ" యని పలికెను. తోడనే నారాయణసింగు గదరిపడి "నాయనా! ఏదీ నా హేమలత? ఏదీ! నాయనా! నిజమేనా, చెప్పుచెప్పు" మని వేగిరపడుచుండ నంతలో హేమలత మేఘములచాటు మెఱుపువలెవచ్చి "దాదా! దాదా! అని పిలుచుచు నానందాతిశయమున నన్యపురుషులుండిరను మాటమఱచి, యానంద బాష్పములతో ముసలివాని యొడిలోఁ గూర్చుండి యాతని కంఠమును గట్టిగఁ గౌఁగిలించుకొని విలపించసాగెను. నారాయణసింగు మనుమరాలిపైఁ జేయివైచి కనులనుండి బాష్పము లామెశిరముపైఁబడ "అమ్మా నాటికి నిన్ను నేఁడుచూచితిని. నిన్నుఁజూచి యానందించుటకు నీతండ్రి లేఁడుగదా! తల్లీ" యని పరిపరిభంగులఁ దన సంతాప సంతోషములను మాటలచేతను చేష్టలచేతను దెలుపుచుండెను. అప్పుడు మదనసింగు వృద్ధునితో "తాతా! నీ కుమారుఁడు వచ్చినాఁడు, చూచెదవా?" యని పలుక నారాయణసింగు తనపుత్త్రుఁ డావఱకే యల్లాయుద్దీను చక్రవర్తిచేఁ జంపఁ బడినట్లు దృఢమగు నమ్మకముఁ గలవాఁడగుటచే నామాట నమ్మక "నాయనా! మీరు నన్నేల పరిహసించెదరు? నాకొడుకెక్కడ? నా కగపడుటయెక్కడ? జలాలుద్దీను చచ్చుటకుముందా రాత్రి నాకును నాకుమారునకును ఋణము తీఱినది. అటువంటి పుత్త్రరత్నము నావంటి పాపకర్మున కేల దక్కును? నాయనా! జనార్దనసింగు! ఇఁక నా కగపడవుఁగదా" అని విలపించుచున్న నారాయణసింగు మాటల కడ్డమువచ్చి జనార్దనసింగు "దాదా! నామాటల నానవాలు పట్టఁజాలవా? నేను జనార్దనసింగును. ఆరాత్రి నేనల్లాయుద్దీను చేతఁ బడకుండ దైవానుగ్రహమునఁ బ్రతికి శిబిరమునువిడిచి, యింతకాలమును మాఱువేషముతో బహుదేశములఁ దిరిగి సమస్తయాత్రలు సేవించి తుదకు పాలిగ్రామమునకు వచ్చి మీరు బ్రతికియుండుట నెఱిఁగి మనశ్శాంతిఁ గలిగి యుండి నేఁడు గలిసికొన్నాను" అని జనార్దనసింగు తన పూర్వాశ్రమవృత్తాంతము నెఱిఁగింప నారాయణసింగు వాని కంఠస్వరమునుబట్టి తన కుమారుఁడని తెలిసికొని యక్కునఁ జేర్చి, యనిర్వాచ్యానందముఁ బొంది "నాయనా! చక్రవర్తి నాకన్నులను బొడిచివేయకముందు నిన్నుఁ గన్నులార చూచినాఁడను నేఁడు నిన్నుఁజూచి సంతోషింప నాకుఁ గనులు లేవు. అయినను నీవును హేమలతయు నాకు రెండు కన్నులయియున్నారు. మీరు దొరకుటచే నాకుఁ గనులు లభించుట" అని పలికి సంతోషమున వెఱ్ఱివానివలె నుండెను. జనార్దనసింగు హేమలతను శివప్రసాదు గృహమునకుఁ గొనిపోవునాఁడుగాని, యీ రెండుదినములలోఁ దన యొద్ద నున్నపుడు

మూల నపహరించిరి. ఈతవచ్చినవాఁడనగుటచే దైవానుగ్రహమున నేనా జలగండము నుండి బైటపడి, గోసాయివేషముతో షాలిగ్రామమున కరిగి యచ్చట నాతండ్రియగు నారాయణసింగును నాముద్దులకూఁతురగు హేమలతయు బ్రతికియుండుటకు సంతసించి, రహిమానుఖాను హేమలతను జెఱఁబట్టి యుంచుచుండ నాఁడు రక్షించి కుల్యా నగరమునకుఁ దీసికొనిపోయి నాస్నేహితుఁడగు శివప్రసాదునింట నుంచితిని. తరువాత రాజస్థానముపైఁ జక్రవర్తి దండెత్తునను మాట విని డిల్లీనగరమున జరుగు చర్యలను గ్రహించి రాజపుత్రుల కెఱిఁగింపఁగోరి, కలందరు ఫకీరుగానుండి రహిమాను ఖాను వద్దనుండి రహస్యములు బైటఁదీసితిని. అంతటనుండియు నేనీనగరమున చిదానందయోగివేషముతో నుండి రాజపుత్రుల క్షేమమునకు నాతపస్సునెల్ల ధార పోసితిని. ఆరాత్రి మహారాణా లక్ష్మణసింగు వారిని మదనసింగు సహాయమువలన రక్షించి, వసంతభట్టును జ్ఞానానందస్వాములవారి వేషము వేసికొని యుత్తరములఁ దెచ్చిన పాండురంగనాథునిఁ బట్టుకొని వసంతభట్టును జంపించి పాండురంగనాథుని మీకప్పగించితిని. నేననేకసేవకుల నుంచుకొని, వారిని నానాభాగములకంపి వసంతభట్టాదుల రహస్యములనెఱిఁగి నేఁడు తురకలనోడించి సఫల మనోరథుఁడనైతిని. నాపేరు జనార్దనసింగు. హేమలత నాకూఁతురు, అంధుఁడగు నారాయణసింగు నాతండ్రి. హేమలత నావద్దకువచ్చినది కాని నా తండ్రిజాడలు తెలియలేదు. ఎఱిఁగినవారున్నయెడ నా కాతనిజాడ నెఱిఁగించి నన్ను ధన్యునిఁ జేయుఁడు. నాకొమార్తెను మదనసింగునకిచ్చి వివాహముచేసెదను." ఇట్లు జనార్దనసింగు తన పూర్వవృత్తాంతమును సభ్యులకుఁ దెలియఁజేయ వా రాశ్చర్యపడి యందఱు నాతనివంక దృష్టినిలిపి చూచుచుండిరి. హేమలత చిత్తూరునగరమున నున్నదనియు, నామెను దన కిచ్చి వివాహముచేయుట నిశ్చయమనియు జనార్దనసింగు పలుకుట మొదట మదనసింగు మిగుల నుప్పొంగుచు, నారాయణసింగు తన గృహమున నున్నట్లాతనితోఁ జెప్పి తనతో రమ్మని పిలిచెను. షాలిగ్రామమునుండి రాజస్థానమునకా యంధుఁడు వచ్చుట కాశ్చర్యమునొంది జనార్దనసింగు చిరకాలముక్రిందటఁ జూచిన తనతండ్రిని దర్శింపఁగోరి రానావద్దను సభ్యులవద్దను సెలవు గైకొని తన మఠమునకుఁ జని, యొక పల్లకిలో హేమలతనుఁ గూర్చుండఁబెట్టి వెంటఁబెట్టుకొని మదనసింగుతో నరిగెను. చిరకాలమునుండి పరస్పర వియోగముఁగల యాప్తబంధువుల విచిత్ర సమ్మేళనము నేత్రోత్సవముగఁ జూడఁగోరి, భీమసింగును సభ్యులును మహారాణాతో బయలుదేఱి మదనసింగు గృహమునకుఁ జనిరి. మదనసింగు తన యదృష్టవశమునఁ దన గృహము నలంకరించిన మహారాణా ప్రభృతులను యథాశక్తిని గౌరవించి

గాని, తా నామెకుఁ దండ్రియగుటఁ జెప్పనందునఁ దనకు జ్ఞాపకము తగిలినప్పుడు రక్తరేఖ గట్టిన గోసాయిగారు తనతండ్రియని హేమలత ప్రథమపర్యాయమున విని విస్మయమొందెను. తా నామెను విడిచిపోవునాఁటికి నెనిమిదివత్సరముల బాలిక నుండి నేఁడు సంప్రాప్త యౌవనయై యుండుటచే జనార్దనసింగు చాలకాలమున కగుపడిన కూఁతును ముద్దుపెట్టుకొని యొడిలోఁ గూర్చుండఁబెట్టుకొనెను. తరువాత సువర్ణబాయి హేమలతను జూడఁగోరినందున జనార్దనసింగామెను లోనికంపెను. సువర్ణబాయి హేమలత సౌందర్యాదులను, మొగమున రసపుత్ర కళను, సత్కులజాత చిహ్నములను, వినయసంపత్తిని జూచి, యామె యెట్లయినఁ దన కుమారున కిల్లాలయినఁ జాలునని కోరుచుండెను. అప్పుడు మదనసింగు జనార్దనసింగును జూచి "అయ్యా! హేమలతకు సహోదరుఁడైన కుమారసింగెచటనున్నాఁడు? అతఁడాదినమున మీమఠమునకు వచ్చెఁగద" అని యడుగ "నాయనా! ఆ కుమారసింగే యీ హేమలతయయ్యెను. యుద్ధమునందు జరిగిన కలకలములో హేమలత దుష్టులపాలఁ బడకుండ పురుషవేషమును వేసికొని యా పేరుఁ బెట్టుకొన్నది" అని జనార్దనసింగుత్తరము జెప్పెను. హేమలతయొక్క సమయోచితబుద్ధికిని యుక్తికిని మదనసిం గాశ్చర్యపడుచుండ నపుడు భీమసింగు లక్ష్మణసింగులయెదుట, జనార్దనసింగు హేమలతను మదనసింగునకిచ్చి వివాహముచేయుదునని చెప్పి, తన తండ్రికిని వివాహమిష్టమగుటచేఁ దద్విషయప్రయత్నముల నొనర్పుఁడని భీమసింగుతోడను దక్కిన రసపుత్రులతోడను జెప్పెను. ప్రతాపసింగు మృతినొందుటచేఁ బెద్ద లెవ్వరును లేరని మదనసింగుపక్షమున భీమసింగు సర్వప్రయత్నములును జేయించి పందిళ్లు వేయించెను. నారాయణసింగును జనార్దనసింగును, హేమలత వివాహమగువఱకును దమ మందిరమునకు రండని భీమసింగు పిలుచుకొనిపోయెను. సంపూర్ణ శరత్కాల చంద్రమండలము నపహసించు హేమలత ముఖావలోకనమొనర్చి ముద్దుపెట్టుకొని మెఱుపుతీఁగఁబోలు నామె దేహమును బిగ్గఁ గౌఁగిలించుకొను నిమిష మెన్నఁడు వచ్చునా యని మదనసింగు నిమిష మొకగడియవలె గడపుచుండెను. రూపొందిన మన్మథునివలె నల్లపట్టుకుచ్చులఁ బోలు మీసములతోడను నీలోత్పలములవంటి నేత్రములతోడను సంపూర్ణ చంద్రబింబమువంటి ముఖముతోను తన హృదయమును బాయకున్న మదనసింగును దలఁచుకొని హేమలతయు వానిఁ గలిసికొను సుదిన మెదురుచూచుచుండెను. అంతట నొక సుదినమున సుముహూర్త మేర్పఱచి జనార్దనసింగు హేమలతా మదనసింగులకు సకల రాజపుత్రముఖ్యుల సన్నిధిని మహా విభవముతో భేరీమృదంగాది మంగళధ్వనులతో వివాహము గావించెను. పద్మినీదేవి హేమలతయొక్క వినయాది సుగుణ

ఇరువదిమూఁడవ ప్రకరణము.

సుందరుఁడట్లు విడువఁబడి యెక్కడ నిలువక పూర్ణయ్యపంతులుగారియింటికిఁ బోయి యొకతావునఁ గూర్చుండి యిట్లని వితర్కించెను "ఇఁక నేనిచ్చటనుండఁ దగదు నిజముచెప్పట నిష్ఠురోక్తి మూర్ఖులకు సన్మార్గ ముపదేశించుట తనప్రాణముల మీఁదికిఁ దెచ్చుకొనుటయే. పోనిమ్ము నేనిచ్చటఁజేరి యాఱువర్షములు కావచ్చెను ఇదివఱకు నా జీతమువలన నార్జించిన విత్తమే నా యావజ్జీవమును సుఖించుటకుఁ జాలును ఈ ద్రవ్యమును భద్రముగ సంరక్షించుటకుఁ దగినవారీపంతులవారే ఇది వీరియొద్దనే యుంచి మార్గవ్యయములకుమాత్రము కొంచెముసొమ్ము నెత్తుకొని మరల దేశసంచారమున కారంభించెదను. ఎచ్చటనైనను దైవవశమున లక్ష్మి చిక్కెనా నాయంతటి భాగ్యవంతుఁ డుండఁడు లేనియెడల దేవుఁడేగతి" అనియెంచి సమయము చూచి తనయుద్దేశమును పూర్ణయ్యగారికిఁ దెలిపి యాతని యనుజ్ఞఁబడసి బయలుదేఱెను.

అక్కట! అట లక్ష్మిసంగతియే చెప్ప మఱచితిమి! వర్తకునియొద్ద లక్ష్మి యున్నప్పుడు క్రమక్రమముగ లెక్కలు వ్రాయుట నేర్చి నెలకుఁ బదునైదురూప్యముల వేతనమును సైతము సంపాదించెను ఈమె సుందరుని వెదకుటకుఁగాని వెదకించుటకుఁగాని తగిన స్థితియందు లేనందున దైవమునందే భారమువైచి నిత్యము నేదో యొక సమయమున నీశ్వరధ్యానమాత్రము తప్పక చేయుచు న్యాయముగఁ దా నార్జించిన విత్తమును క్రమమైన మితవ్యయముచేయుచు వేఱుగ నొక యద్దెయింట నివసించుచుండెను ఆయిల్లు ప్రత్యేకముగ నేర్పడియుండుటచేఁ దన స్నానము, వంట, భోజనము, పడక మొదలగువానికిఁ దగినంత యానుకూల్యము గలిగియుండెను. సుందరుని విడిచిన విరహవేదన బాల్యమునందున్నంతకాలము నొకతీరుగ నుండెను. ఇప్పుడు పదునాల్గుసంవత్సరముల వయసువచ్చెను. దుఃఖము భరింప నలవికానిదై తోఁచెను అయినను లక్ష్మి మిక్కిలి ధైర్యవంతురాలు ఎంతధైర్య మవలంబించినను దుఃఖమనునది యూరకుండునా? కొంచెము తెలివిగల సమయములందెల్ల వచ్చి యావహించి, మతిని జెఱిచి పండుకొనఁబెట్టుచు, మరల లేవనెత్తుచు, నిటు నటుఁ దిరుగునట్లు చేయుచు, కలవరింపుమాట లాడించుచుఁ, గన్నులనుండి జలము వఱదలై పాఱించుచుఁ, దనకుఁ దోఁచినన్నిపాట్లు పెట్టుచునే యుండెను తాను స్త్రీయగుట నితరులకుఁ దెలియకుండ నటించుట మఱియొకబాధ. జీవనమున్నంతవఱకుమాత్ర మీ గుట్టును మట్టుపెట్టి యేదో యుపాయముచేఁ బ్రాణమును విడువవలయుననియుఁ బ్రాణముపోయినతరువాత గుట్టు బయల్పడిననేమి యనియు, అనుకొనుచువచ్చెనుగాని యాత్మహత్య గొప్పదోషములలోనిది యను ధర్మసందేహ మొకమూల బాధింపఁజొచ్చి

ములకు మెచ్చిరో, పుత్రసమానుఁడైన మదనసింగుపైఁ గల ప్రేమ నెంచిరో, యామెకు సమస్తాభరణములను పెట్టి తన యింటఁ బెండ్లికొమార్తెను చేసెను చూచినవారందఱు నది యనకూల దాంపత్యమని పొగడ హేమలత మదనసింగును వివాహమాడెను వివాహమహోత్సవ మైదునాళ్లను మహావైభవముతో నడచెను అతఁ డేకపత్నీ వ్రతస్థుఁడై విద్యావంతురాలయిన యామె సాంగత్యముచే నపారసౌఖ్యము నొందుచు నారాయణసింగుతోడను మామగారితోడను సుఖముగఁ గాలక్షేపము చేయుచుండెను. వివాహమైన నెలదినముల కబ్దుల్ ఖరీము మాలవీని మదనసింగు భీమసింగునకుఁ జూపి యాతఁడు మ్లేచ్ఛరాజ్యమును బాసి చిత్తూరురాజ్యమున నుండుట కనుజ్ఞ వేఁడుచుండుట తెలియఁజేయ భీమసింగందులకు సంతోషించి యాతనికి నెలకుఁ బదునైదు వరాల వేతనముగల యుద్యోగము నిచ్చి యాతని కుటుంబమునుగూడ రప్పించెను ఆనాటనుండియు మాలవి చిత్తూరు వాస్తవ్యుఁడై మహారానా కొలువులోనుండెను

తరువాత హేమలత సుఖముగనున్న వార్తను శివప్రసాదునకును జంద్రసేనునకునుఁ దెలియఁజేయుటకు మదనసింగు వారికడకు మనుష్యులనంపెను తనకుఁ గడు సహాయమొనర్చిన చంద్రావతి కుత్తరము వ్రాసి హేమలత యా మనుష్యులచేతికిచ్చెను. హేమలతా మదనసింగుల యనురాగఫలమై, వివాహమైన రెండుసంవత్సరములనాఁటికి వారికొక కుమారుఁ డుదయించెను. ఆతనికి మదనసింగు మాధవసింగని తన తండ్రి పేరుపెట్టెను. తరువాత వారి కనేకులు కొమారులును కొమార్తెలును జనించిరి మదనసింగు రాజభక్తియుక్తుఁడై తన తండ్రికంటెను బినతండ్రికంటెను పరాక్రమమునఁ బేరుగాంచి శత్రువులకుఁ బ్రక్కలో బల్లెమై రానాకు గుండెకాయయై పుత్రపౌత్రాభివృద్ధి గలిగి వర్ధిల్లుచుండెను

సంపూర్ణము

నందున మరల నూరకుండుచుండెను ఒకనాఁడు తన వాడుకప్రకారము జవళి యంగడియందుఁ గూర్చుండి వస్త్రములు విక్రయించుచుండ నొక క్రొత్తమనుష్యుఁడు వచ్చి దూరమునఁ గూర్చుండి యూరక లక్ష్మీముఖము చూచుచుండెను. లోపలిగుట్టు పెరుమాళ్లకెఱుక యనునట్లు లక్ష్మి స్త్రీయగుట తానే యెఱుఁగును గావున నాతఁ డెవ్వఁడో తనగుట్టుఁ దెలిసివచ్చిన దుర్మార్గుఁడేమో యనుకొని యనుమానించుచు—

ల— ఏమి యట్లు చూచెదరు? మీకేమి కావలెను?

మను— నాకు మీ దయ కావలెను (అని లేచి కొట్టులోనికి రాఁబోయెను)

ల— లోపలకు రావద్దు రావద్దు అచ్చటనేయుండి యడుగుఁడు కావలసిన వస్త్రము తీసియిచ్చెదను

ఆమనుష్యుఁడు కొన్నివస్త్రముల నడిగినవెలయిచ్చికొని కొనిపోయెను. నాఁటి రాత్రి యింటికిఁబోయి యామె మనస్సంతయు సుందరునియందుఁ దగులుకొని మరల రానందున భోజనముమాని యూరక యేడ్చుచు శయనించి పరిపరివిధములఁ జింతింపసాగెను ఏనాటికిని సుందరునివార్తయైనఁ దెలియరాదయ్యెను ఆశ నిరాశ చేసికొనెను దుఃఖమును భరింపఁజాలక యాత్మహత్యవలని పాపమునైన భరింపఁగలనని యూహించి ప్రాణత్యాగము నిశ్చయించెను మఱునాఁడుదయమునఁ దనకు జ్వరము వచ్చినదనియు నాలుగుదినములు సెలవుగావలెననియు నొక చీటివ్రాసి వర్తకునికంపి వీధితలుపును మూసివేసెను. వర్తకుఁడు తగినవైద్యులను దన లేఖకుని యింటికంపుచు వచ్చెను గాని లక్ష్మి వారివలన నొక మిరియపుగింజనైనఁ బుచ్చుకొనలేదు ఒక్కరికిని జేయిచూపలేదు ముఖమెత్తిచూడలేదు వేయేల? తలుపే తీయలేదు ఈ మనోవ్యాధి కౌషధమక్కఱలేదు మనోవ్యాధికి మందులేదు. ఇట్లు మూఁడురాత్రులును మూఁడు పగళ్లును క్రమమైన నిద్రాహారము లెఱుంగక దుఃఖసాగర నిమగ్నయై యేకరీతిగ నీశ్వరుని గడపటిధ్యానముచేసెను నాలవదినమున నాహారము వర్జించెను ఒకగట్టి నూలుత్రాడు తెచ్చి దానికి మైనము పూసి యొకకొనకు నురిముడివేసి రెండవకొనఁ దన పడకయింటిలోని మంచమునకు సరిగానున్న దూలమునకుఁ గట్టియుంచి రాత్రియగువఱకు వేచియుండెను ఆనాఁటి నడురేయివఱకు నీశ్వరధ్యానము తప్ప తక్కిన సమస్తకార్యములను వర్జించెను అర్ధరాత్రము కాఁగానే తన పడకయింటిలోనికిఁబోయి యింక నేటి పురుషవేషమని యావేషమునుదీసి స్త్రీవేషమును ధరించి దీపము నార్పివేసి, మంచమెక్కి నిలువఁబడి యురిత్రాడందుకొని మెడకుఁ దగిల్చి యొక్క నిట్టూర్పు పుచ్చి యిట్లనియె "హా! రక్షక! ఈశ్వరా! ఇంతకాలమునుండి నిన్ను వేఁడుచున్నను నా మనోనాయకునిఁ జూపవైతివి నావంటి పాపాత్మురాలి కట్టి సకల సద్గుణ

సంపన్నుఁడగుపతి యెట్లు లభించును? నా మోము ఫలమిట్టిదయ్యెను. ఇందుకై నాకు దుఃఖము లేదు. నేను పుట్టినప్పుడే బలవన్మరణము నొందవలసినదానను. హా! పరమేశ్వరా! ఏ మహానుభావుఁడు నన్నామరణమునుండి కాపాడెనో, ఏ మహాపురుషుఁడు నేను విషమిశ్రితమైన భక్ష్యమును జేతఁబూని భక్షింపఁజూచుచున్నప్పుడు తన తెల్లతామరల వంటి నేత్రములందుఁ గొంచెము కెంపు గన్పింపఁ గపటకోపముతోఁ గించిద్రూక్షేక్షణములు నా మనస్సున కమృతధారలుగాఁ గురియించి కనుసన్నచే నన్ను వారించి బ్రతికించెనో, ఏ జగన్మోహనుఁ డెల్లప్పుడు నా హృదయవీధి నచ్చునఁ బొడిచినట్టు కనఁబట్టుచున్నాఁడో, అట్టి పరోపకారపారీణుఁడును పరమసాత్త్వికుఁడును త్రిలోకసుందరుఁడునగు సుందరుఁడు నన్నుఁబాసి యెట్టి యిడుమ లొందుచున్నాఁడో! ఓ యీశ్వరా! ఆతని కిట్టి యాపదలు రానీయక వర్ధిల్లఁజేయుము" అని యొక్కయూకున మంచముమీఁదినుండి యుఱికెను. ఆహా! దైవమాయ యెట్టిదో తెలియదు. ఆ మెడ యురియందు బిగింపఁబడుటకు మాఱుగా నురిత్రాడు దూలమునకుఁ గట్టిన ముడియే జాఱి, యా చిన్నది నేలఁబడుటకు మాఱుగ మంచముమీఁదఁ బడెను. పడిలేచి కూర్చుండి యురిని మెడనుండి తప్పించి చేతఁబట్టి యిట్లని వితర్కించెను 'ఏమి యీమాయ! ఈ జాఱుముడి జాఱక గట్టిగ దూలమునకుఁ బిగివేసి కట్టిన యాముడి యేల జాఱినది! జాఱినను నేను మంచముమీఁద నెట్లు పడితిని? దూలమున కక్కడ కట్టిన కట్టిక్కడి కెట్లు వచ్చినది? అయ్యో! దుఃఖావేశముచేఁ దెలియఁజాలకున్నాను. కానిమ్ము. నిచ్చెన తెచ్చి మరల దూలమెక్కి కట్టెదను" అని లేచి దీపము వెలిగించి నిచ్చెనకై పైకిఁబోయెను. అంతలో గుభీలుమని బరువైన దేదియో మంచముమీఁద నాకస్మికముగఁ బడెను. ఆ ధ్వని వినఁగానే లక్ష్మి గుండె గభీలుమనెను. "ఛీ! చావునకు తెగించినదానను నాకు భయమేలవచ్చినది!" అని యూహించి గదికి మరలివచ్చి దీపపు వెలుఁగున పూర్ణచంద్రునివంటి ముఖమును, చంద్రుని కళంకమువలె నొప్పుచున్న ఒవిరిగడ్డమును మీసలును చంద్రునిచుట్టు నావరించియున్న క్రొక్కాఱు మొగిళ్లవంటి సంపూర్ణశిరోజములును గల పురుషుఁ డొకఁడు మంచమెక్కి కూర్చుండి యుండుటచూచెను. చూచి యొక్కుమ్మడిని ముంచుకొనివచ్చిన భయముచేఁ గన్నులు మూసికొని పుండరీకమును గనిన కురంగిచందంబున వడవడ వడఁకుచు ద్వారము దాటి లోపలికిఁబోక యచ్చటనే కొయ్యవాఱి నిలిచెను. మరలఁ గన్నులెత్తిచూచి "యీతఁ డెవ్వఁడు? నన్ను రక్షింపవచ్చిన దైవమా? లేక భక్షింపవచ్చిన దయ్యమా? ఎవరు? ఏల వచ్చెను? ఎట్లువచ్చెను?" అని యెన్నియో విధములఁ జింతించి మాటలాడవెఱచి యూరకుండి, యూరకున్నయెడఁ బ్రయోజనమేమి యని ధైర్యమవలంబించి డగ్గుత్తికతో—

ల— మీ-మీ-మీరె-మీరెవరు?

పురు— ప్రాణేశ్వరీ! నన్నెఱుఁగవా? ఎవ్వఁడు నిన్ను పుట్టినప్పుడును, విషభక్షణసమయమందును ఇప్పుడును రక్షించెనో, ఎవ్వని సదా రక్షింపుమని నీ మనఃపూర్వకముగ నీశ్వరుని ధ్యానించితివో, ఏ పాపాత్ముఁడు నిన్నిట్టిదుర్మలపాలు చేసెనో, వాఁడే వీఁడు వీని నేరములను క్షమింపుము

లక్ష్మి కంఠస్వరమునుబట్టియు ముఖలక్షణములనుబట్టియు నానవాలుపట్టి 'హా పరమేశ్వరా!' యని యొక్క కేకవేసి యా మంచముమీఁది నొక్క దాటునఁ జని యాతని చేతులపై వ్రాలి చైతన్యము నష్టై విడిచెను సుందరుఁడు చేయు శీతోపచారములచేఁ గొంతసేపున కామెకుఁ దెలివివచ్చెను అప్పుడు వారి సంతోషము యొక్క పరిమాణము వారే యెఱుఁగరు ఇఁక నితరులకు వర్ణింప నలవియగునా?

ల— ఆహా! ఇన్నిసారులు నా ప్రాణములను గాపాడిన మిమ్మేమని కొనియాడ నేర్తు? మునుపు రక్షించినది యాశ్చర్యము కాదు ఎక్కడనో దేశాంతరమునందుండిన మీకు నాస్థితి యెవ్వరెఱిఁగించిరి? ఇంత యర్ధరాత్రమునందీ చీఁకటిలో తలుపులన్నియు మూసియుండ సాక్షాద్భగవంతునివలె నెట్లు ప్రత్యక్షము కాఁగలిగితిరి?

సుం— ప్రాణేశ్వరీ! వినుము నేనీ బెంగుళూరుకు వచ్చి పదునైదు దినములైనది పది దినములనుండి నీవు జవళియంగడియందుండఁగాఁ జూచుచునే యున్నాను నీముఖము చూడఁగనే నావలెనే నీహృదయము నేదో యొక కారణముచే పరితపించుచున్నట్టు తోఁచి నీవృత్తాంతమును వర్తకునడిగి నీవోడయం దేఱ్చుచుండఁ దానభయప్రదానమిచ్చుట మొదలుగాఁగల యావద్విషయములను దెలిసికొంటిని అటుపిమ్మట నేను మున్న బట్టలుకొను మిషమీఁద నీతో ముచ్చటించి కొన్ని వస్త్రములను గొనిపోతిని

ల— అవును. నన్ను మీరు పోల్చుట కవకాశమున్నది. నేను పురుషవేషముతో నున్నానని మీరెవలకే యెఱుఁగుదురు మీకీ వికారవేషమబ్బునని నేను స్వప్నమందు ననుకొనలేదు నాథ! ఈ జోగివేష మేల పూనితిరి?

సుం— మఱి లక్ష్మిని విడిచినవారు జోగులు గాకుందురా?

లక్ష్మి— మీమాటలు మిక్కిలి వింతలు ఎన్నాళ్లకు మీ మధురాలాపములు వినఁగల్గితిని! ఈయింట మీరెట్లు ప్రవేశింపఁగలిగితిరి?

సుం— ప్రక్కనున్న కంతలోనుండి మిద్దెయెక్కి కన్నముఁజేసికొని యటుక మీఁదికి దిగితిని. మహాపతివ్రతవైన నిన్నిట్లు పరిశోధించినందుకు నన్ను క్షమింపుము.

ల— అమ్మ నాయన! మీరు గట్టిదొంగలు ఇదియు నొకవిద్యయేకదా? నన్ను మీరు పరీక్షించుటకు రాలేదు నా ప్రాణములిచ్చుటకు వచ్చినారు.

సుం—— నీవు బుద్ధిమంతురాలవని యెంచితినిగాని నీబుద్ధి తెలిసెను పో.

ల—— ఏమిచేసితిని? నాబుద్ధి యేమి చూచితిరి?

సుం —— దుఃఖములువచ్చెనని యిల్లే సాహసింతురా? దైవవశమున నేను రాఁబట్టిగాని, లేనియెడల——

ల—— అబ్బ! ఇక నాసంగతి నుచ్చరింపకుఁడు ఒడలు కంపమెత్తును

సుం—— నీ వా యురిత్రాడు మంచముమీఁదికి వ్రేలాడునట్లు కట్టలేదుసుమీ! కొంచెము దూరమునే కట్టితివి నేనే యది విప్పివేసి మంచమునకు మీఁదుగ దూలమున నూరక వేసియుంచితిని

ల—(పెట్టెఁదీసి యొకపుస్తకము చేతికిచ్చి) ఈలెక్క మీకొప్పగించునంతటి మహాభాగ్యము పట్టునా యని వేయిదేవతలకు మ్రొక్కుచుంటిని ఈనాటికి నానోముఫలించినది

సుం —— ఏమిలెక్క యిది? (పుస్తకమువిప్పి) ఓహో! నీ యార్జనయు వ్యయములునా? అబ్బా! వేయిరూపాయలకంటె నధికముగనే నిలువచేసితివి! నీ వార్జించి యింత నిలువను జూపుట చూడఁగా పురుషుఁడనయ్యు నీ సన్యాసివేషముతో నీయొద్దకు వచ్చుటకు సిగ్గగుచున్నదిసుమీ!

ల——ప్రియ! ఏల యిట్లుచెప్పెదరు? మీ పాదనఖమునైనను నేను బోలనేర్తునా? ఏదో కొంత ధన మార్జించుట ఘనమా? శ్రమపడి యొకరిప్రాణము నుద్ధరించుట ఘనమా? తమ కీప్రాణదానఫలము చాలును నాథ! ధనమునం దేమియున్నది? నేటివలెనే తమ రెన్నిదేశములం దెందఱిప్రాణములను రక్షించితిరో

సుం——ప్రియురాలా! ఈ స్తోత్రపాఠములకేమి? వినుము నీవు చేర్చియుంచిన వెండినాణెములకంటె రెట్టిగా బంగారు నిష్కములు నేను నార్జించి యుంచితిని

ల——(మిక్కిలి యాశ్చర్యపడి) నేనిదివఱకే యూహించియున్నాను తమవంటి వివేకు లూరక కాలయాపనము చేయరు ఈపాటి గ్రహింపఁజాలనా?

ఆరాత్రియంతయు నిట్లు సంభాషించుచుఁ దెల్లవార్చిరి నిద్రాహారముల నిప్పుడు సైతము మఱచిరి "గీ మునుపు సైపదు సంతోషమున భుజింప। వెనుక సైపదు చింతచేతను భుజింప" అను విజయవిలాసమునందలి వాక్య మప్పటిమాటయేకాని యిప్పుడు నిజమై తోఁచెను వీరిద్దఱు నొకరినొకరు విడిచినతరువాత జరగిన విషయము లన్యోన్య మాలింగించుటయు వర్ణించుటయు వారి జన్మము లున్నంతకాల మప్పుడప్పుడు జరుగుచునేవచ్చెను తెల్లవాఱినతరువాత సుందరుఁడు క్షౌరాదికముఁ దీర్చుకొనెను దంపతులు మంగళస్నానము లాచరించి నూతనవస్త్ర మాల్యాలంకారములను ధరించి రతీ మన్మథులవలె నొప్పిరి సుందరుఁడు తానామెవద్దఁ గొనితెచ్చిన చీరయు రవికెయు

లక్ష్మికిచ్చి ధరింప జేసెను ఆ దినమున వారొక గొప్ప పండుగ చేసికొని యీ వృత్తమును వర్తకునికిఁ దెలిపి తమయింటికి విందునకుఁ బిలిచిరి వర్తకుఁడు మి: సంతోషము నొంది వారిని మన్నించి వచ్చి విందారగించి తాంబూలము గైకొని లక్ష్మి యొక్క సుగుణజాలములు వర్ణించి సుందరునికిఁ జెప్పుచు నచ్చట నుల్లాసముతోఁ గొంతప్రొద్దు పుచ్చి, యిద్దఱికి నమూల్యవస్త్రములు కట్నమిచ్చి తగిన మర్యాదలతో నాదరించెను అచ్చట లక్ష్మీసుందరులు సకలసుఖములతో నైదుదినములుండి తరువాత వర్తకునియొద్ద సెలవుదీసికొని శ్రీరంగపట్టణమునకుఁ బోయి పూర్ణయ్యగారి యింటఁ బ్రవేశించి యచ్చట మున్ను నలంది సుందరుఁ డుంచిన ధనమును బుచ్చుకొని బయలుదేఱి క్షేమముగఁ జెన్నపట్టణముఁ జేరి పొగయోడ వచ్చువఱకు నాల్గుదినములు నిలిచి తమకుఁ గావలసిన వస్త్రములను పుస్తక సామగ్రియుఁ గొని యొకదినము పగలు నాల్గుగంటల సమయమున నావ నెక్కిరి. సాయంకాలమున నావ నడచుట కారంభించెను ఇద్దఱు కాయకష్టములు పడి యారితేఱినవా రగుటచేతను, నుండోరుల నెడఁ బాయకుండుటచేతను, లక్ష్మీసుందరులకీ సముద్రప్రయాణ మంతకష్టముగఁ దోఁచలేదు మనస్సు సంతుష్టిగనున్నయప్పుడు కష్టములు కానరావు అప్పుడు లక్ష్మీసుందరులోడ మీది భాగమునకు వచ్చి సాగరము మీఁదినుండి వచ్చు చల్లని మందమారుతమున కలరుచు హాయిగా విహరించిరి అప్పుడు వారి కిట్టి సంభాషణమయ్యెను—

సుం—మనవారీ భరతఖండమును విడిచి యిటువంటి యోడలపై నెక్కిపోయి యితరదేశములందలి యద్భుతములైన విశేషములను గ్రహించి యున్నతస్థితికి రాఁదగిన నోము నోచరైరికదా?

ల— మనదేశమునందు లేనట్టియు నితరదేశములందున్నట్టియు విశేషము లెవ్వి?

సుం—చూచుచు నిట్లడిగెద వేమి? ఈ యోడ చూడుము దీని నెవరు తెడ్డువట్టి నడుపుచున్నారు? తెరచాఁపలు సైత మెత్తివేసినారు ఎంతవడిగాఁ బోవుచున్నదో చూడుము.

ల—యంత్రసాహాయ్యముతో నోడలు నడుపుట మన పూర్వులకుఁ దెలియదా?

సుం—ఎట్లు దెలియును? కూపకూర్మములకు సముద్రతరంగములవలని యాహ్లాదము తెలియునా? పొగయోడలే యననేల? పొగబండ్లో? అవి యింకను మనదేశమునకు రాలేదు. కొంతకాలమునకవి యిచ్చటను వచ్చును వచ్చినయెడల కాశినుండి రామేశ్వరమునకు హాయిగ బండిలో నిద్రపోవుచుఁ గొన్నిదినములలోనే యనాయాసముగఁ బోవచ్చును.

ల— ఆహా! వారలబుద్ధియే బుద్ధి చూడుఁడు చూడుఁడు అటుచూడుఁడు! ఆ యద్దపుగూఁటిలో వత్తి చమురు లేకయే యొక యాంగ్లేయుని చేయి తాఁకినంతనే దీపము వెలిఁగి పూర్ణచంద్రునివలెఁ బ్రకాశించుచున్నది

సీ కనియెఁ బద్మదళాక్షుఁ గౌస్తుభమణివక్షు శ్యామలదేహు నాజానుబాహుఁ
గాంచన కౌశేయుఁ గాంతావిధేయు గంధర్వకోటివిలాసు నవ్యహాసు
బ్రహ్మాండ ధౌరేయు బ్రహ్మానుసంధేయు దనుజారిశరణు దేవనుతచరణు
జలజాప్తనతతేజు సకల యాదవరాజు భక్తమందారు శోభనవిహారు
సకలదైవతమౌళిరత్నకిరణప్ర । చయవిభూషితపదనీరజాతు భువన
రాజిజలసేతు నభ్రగరాజకేతు । శ్రీవధూటీమనస్సంచరిష్ణుఁ గృష్ణు. ౯౮
వ కని కృతప్రణాముండై నిలిచిన నతని సుచితప్రకారంబున సంభాషించి భద్రాసనా
సీనుం గావించి యిట్లని యానతిచ్చె. ౯౯
మ ముదమే యత్తకు ధర్మరాజునకు సమ్మోదంబె భీముండు స
మ్మదలీల న్విహరించునే కుశలమే మత్ప్రాణమైపాల్గు నా
త్రిదశాధీశ్వరసూతికిన్ నకులుఁడుం బ్రీతాత్ముఁడే సౌఖ్యసం
పదఁ బాంచాలి మెలంగునే పరిజనుల్ భవ్యాత్ములే యెప్పుడున్. ౧౦౦
చ అనవుడు మాద్రిపట్టి వినయంబున నిట్లనిపల్కెఁ దేవకీ
తనయ భవత్కృపామహిమ తల్లివిధంబునఁ బ్రోవఁగా ముదం
బ నెగడుఁగాక మాకును విపన్నతగల్గునె కుంతిదేవియు
న్వినుతచరిత్ర ద్రౌపదియు నిండినవేడ్కఁ జరింతు రెంతయున్ ౧౦౧
వ నావుడుఁ గృష్ణుండు సంతసిల్లి సహదేవునింజూచి ప్రొద్దుగ్రుంకుచున్నయది రేపకడ
సహసంభాషణంబయ్యెడుఁ బథశ్రాంతిదీఱ విశ్రమింపుమని యొక్క ధర్మప్రసాదం
బు విడియ నియమించి వీడుకొలిపి యప్పుడు గొలువుసాలించి తాను నభ్యంతర
మందిరంబున కరిగెనంత. ౧౦౨
క. కమలినిఁ బొమ్మని కరములు । నిముడుటఁ దన్నదియువారుణీ పరిచయదో
షమునకు రవి ప్రాయశ్చి । త్త మొనర్పఁ గొనెనన నపరధరమునఁ బడియెన్. ౧౦౩
గ ఎన్నఁడును బగలును వేఁడి యెడలనట్టి । భానుఁ గని బ్రహ్మ కోపించి వానినీమఁ
గువలయాప్తున కియ్యఁ జిగురునఁ దోర । ణ మొనరిచె నన సాంధ్యరాగము దనర్చె
సగపాలు సాంధ్యరాగము । నిగిడినఁ గెంజాయఁ దనరి నెలఁచీఁకటిచే
సగపాలు నలుపునొందుచు । గగనము గురివెందగింజకైవడిఁ బొల్చెన్ ౧౦౪
గీ. చలివెలఁగు లేఁడు రేచామనిపుడు । పెండ్లియాడెడు నంచును బ్రీతిఁ దెల్ప
ముద్దియలు పెట్టు ముత్యాలప్రుగ్గులనఁగ । గగనతలమునుండి చుక్కలు వెలింగె
సీ. సంధ్యాంగనామనోజ్ఞ వినీలవేణికాభారప్రభాకదంబంబనంగ
గగనభాగ శరావసంజాత హితదీపసంభూత సాంద్రకజ్జలమనంగ

బరిథనాహరణ తత్పర పశ్యతోహరగణ నియుక్తాదృశ్యకరణీయనఁగ
నఖిల నిర్మలపదార్థావబోధక్రియా విజ్ఞాన పరిపంథ్యవిద్యయనఁగ
శ్యామలంబయి మేదురంబగుచుఁ గన్నుఁ బ్రామి వెలియును లోను నేర్పడఁగనీక
నీరజాతోద్భవాండంబునిండ నంధ కారపటలంబు నురువడిఁగలయఁబర్వె ౧౦౭.

చ ఇనుఁ డొకయింతమాటునకు నేగిన యంతటిలోననే నయం
బును దగవుల్ త్యజించి నవపుష్పిణియయ్యె మధువ్రతంబు నై
కొని సుఖనిద్రఁ జెందె నదిగోఁ గను పద్మినియంచు నింతి న
వ్వెననఁగఁ గైరవంబులు నవీనవికాసమునొందె నత్తఱిన్ ౧౦౮

క జక్కవలడంగ నంబుధు । లుక్కుమిగిలెఁ బొంగ విరహులొగిఁ గ్రుంగ సురల్
లుక్కిక్కి ళ్లుప్తిమింగ నలినము । నక్కిళ్లవడంగఁ దూర్పునను శశిపొడమెన్. ౧౦౯.

వ ఇట్లుదయించి ౧౧౦.

చ క్రమమున దిష్టవర్తకుఁడు గౌరవమొప్ప సురేంద్రువీట వ
జ్రములు సుధారసంబు ఘనసంభవమౌక్తికకోటి విల్చి నై
య్యమున దనరంగ నమ్మ వరుణాశకునై గగనాబ్ధిలోన వే
గమునఁ జరింపఁజేయు తెలికప్పలినాఁగ శశాంకుఁడొప్పెఁ దాన్. ౧౧౧.

చ అల గురుపత్నిఁ బొందిన దురాత్ముఁడు చంద్రుఁడు దన్గరంబుల
న్బలువిడిఁబట్టునోయనుచుఁ బద్మిని స్వాలయసీమఁజొచ్చి తాఁ
దలుపులుమూసికొన్నగతిఁ దామరరేకులుమోడ్చెఁ బట్టికి
న్వలదని చెప్పఁబోవుక్రియ వారిధి మిన్నులుముట్టె నెంతయున్ ౧౧౨

చ చెలియలికట్టఁ గైకొనక చిత్రముగాఁగఁ బయఃపయోధి యు
ట్టలముగఁ బొంగి వీచులు దడంబడ లోకములెల్ల ముంచెనో
చిలువలఱేని భూషణము చేసినవేలుపుకొండ భూమిపైఁ
గలయఁజరించెనో యనఁగఁ గప్పె జగంబులఁ బండువెన్నెలల్. ౧౧౩.

చ. గిరులు సితాద్రులై తనరెఁ గేసరులయ్యె మృగంబులెల్ల సుం
దరులును భారతీమహిమఁబొల్చిరి మానవులెల్లఁ జూడ శం
కరులనఁ బొల్చి రాపగలు గంగలునాఁ గడునొప్పెఁ బక్షు లం
చలుచులమీఱెఁ జంద్రకరజాలముసోఁకినఁ జిత్రవైఖరిన్. ౧౧౪.

వ అంతకమున్న యమ్మురాంతకుండు సాయంకాల సాంధ్యక్రియలు నిర్వర్తించి సహదేవునిం బిలిపించి యతండును దానును సత్యభామామందిరంబున మరకత పాత్రంబుల షడ్రసోపేత రుచిరాన్నంబులు భుజించి హస్తప్రక్షాళనంబొనరించి

కర్పూరతాంబూలం బొసంగి యతని విడిదికిం బోనియకించి తానును బాదాంత పర్యంత ముక్తాహారంబు ధరియించి పన్నీర పరిపూరితగళంతికా ప్రభాగౌరవంబును జతురశీతి ప్రభేదబంధ చిత్రితకుడ్య విరాజితంబును మనోజ్ఞ పద్మరాగ మణిదర్పణ మండితంబును నీలకీలితకాంచన పాదుకాయుగళకలిత పర్యంకాంతప్రదేశంబును శ్రుతిసంవృత విపంచికాంచితంబును నలినపూగనాగవల్లీమౌక్తికచూర్ణ కర్పూర పూర్ణరత్నస్థాపిత హాటక పేటికారాజితంబును మంజులప్రవాళకృత మంచాలంబిత హంసతూలికాతల్ప డోలావిలాసంబును మంజులమణిదీప సహస్ర తేజోమయంబును ద్రాక్షా శర్కరా కదళీ ఖర్జూర క్షీరాది నవ్య ద్రవ్యయుక్తంబును సంకుమ కుంకుమ కస్తూరీ ఘనసార సమ్మిళిత హృద్యగంధసార సంపూరిత ముక్తాశుక్తి వాసితంబును బహువిధ విచిత్రవితాన సముల్లసితోపరిభాగంబును నిజసౌందర్య విజిత విబుధాంగనాసహస్ర దాసీసహస్ర పరిపాలితంబునునగు నొక్క మహోత్సేధ సౌధంబున సత్యభామాసమేతుండై సరసకేళీలోలమనస్కుండై యలసి మలసి నిదురగదుర సుఖనిద్రాపరవశుండై యుండెనప్పుడు ౧౧౫

గీ. చక్రవాకంబుకవలును జారిణులును । దక్కఁ దక్కిన జంతుసంతానమెల్ల
వివిధ సంతోషలీలల విఱ్ఱవీఁగి । మదులఁ బొడమిన యలసత నిదురఁజెందె ౧౧౬

వ. అంత.

జక్కవలమించు వెన్నెలలఛాయఁగూడి । మిగులఁ గమలానురాగంబు మిన్నుముట్టె
ననఁగఁ దూర్పున కంతంత కగ్గలించి । యరుణకాంతులు దిక్కుల నత్తమిల్లె

గీ. చుక్కలును గైరవంబులు సొంపుదక్కె । ముచ్చముణుగుచు నందంద బిచ్చపడియెఁ
జక్రవాకంబులును సరోజాతములును, గడఁగి వికసించె నయ్యుషఃకాలమునను

చ. కలువలతోని తోడి చెలికాఁడు జగంబులలోనఁ గల్గు పు
ణ్యులు సురలోకసౌఖ్యముల కోర్కెమెయిం జను పెద్దత్రోవ మిం
చుల తలకట్టు లోకముల చుట్టము చీఁకటిగొంగ వేఁడిలా
గుల వెనుదిట్ట తూర్పుదెస కొండపయిన్ బొడతెంచె నత్తఱిన్ ౧౨౦

సీ. తన మనోహరదీప్తితతి దిశాకామినీ సిందూరలేఖలఁ జెన్నుకొలుపఁ
దనవింత చెలువంబు దళదబ్జరాగ రంజితధరంబులఁ గ్రొత్తసిరులుగొలుపఁ
దనకాంతి హేమాద్రిఁ దనరురోచులఁగూడి యెల్లలోకములను వెల్లిగొలుపఁ
దనమెఱుంగులు ధరాతలముపై నిండఁగఁ గుంకుమ నెఱపిన కొమరుఁగొలుపఁ
దన వెడంగుల విలసిల్లు వనములకును । సురుచిరంబుగఁ బల్లవస్ఫూర్తిగొలుపఁ
గెంపుఁజాయల గిరికొను మొంపుమెఱసి । బాలభానుండు మింటిపైఁ బరిఢవిల్లె

వ. ఇవ్విధంబున సూర్యోదయంబగుటయు నంతకుమున్న వైణికవైణవికపాఠక వైతాళిక
మధురగానంబులచేత నవ్వనజనాభుండు మేల్కాంచి కాల్యకరణీయంబులుదీర్చి
మనోహరవస్త్ర గంధమాల్యాభరణ భూషితుండై యుద్ధవాక్రూర బలభద్ర సాత్య
ప్రద్యుమ్నానిరుద్ధాదులం బిలిపించి వారలుం దానును గొలువుకూటంబున కరు
దెంచి తత్తదుచితాసనాసీనులై యుండిరంత ౧౨౩

గీ. వనజనాభుని యానతిగొని రయమున । వేత్రహస్తుండు పాండవవీరవరునిఁ
బిలువ నాతండు భూషణమ్ములు ధరించి । యింపుతోడుత హరికడ కేగుదెంచె

వ. ఇట్లువచ్చిన సహదేవునిం గూర్చుండ నియోగించి మృదుమధుర సరససల్లాపంబులఁ
బ్రొద్దుపుచ్చుచున్నంత నీ రాకకుఁ గారణంబేమని యడిగిన నతం డయ్యదునాయకున
కిట్లనియె ౧౨౪

సీ. ధరణిఁ గుండినపురీధవుఁడు చతుర్ధనుఁడను నొక్కరాజు మాయాహయంబు
నెక్కి యాకసవీధి నేతెంచునప్పుడు యమునలో నీరు దేవాళిఁ గూర్చి
తర్పణంబొనరింపఁ దద్ధరిముఖఫేనఖండంబు దైవసంఘటనకతనఁ
దమహస్తయుగళిలోన మహాద్భుతంబుగాఁ బడుటఁ జిత్తమునఁ గోపంబుపొడమి
యంబుజోద్భవ రుద్రాదు లడ్డపడిన । నీహయము మీఁదనున్న నరేంద్రుశిరము
చక్రమున నొండె నిష్ఠురాస్త్రముల నొండెఁ । ద్రుంతు మాసంబులోనని తొడరిపలుక

వ. అందులకు నతండు భయంబొంది ధనంజయుండు వేఁటఁబోవఁ దెలిసి యాచొప్పున
నవ్విజయధురంధరుం డవ్విజయుకడకువచ్చి భవన్నామధేయం బుగ్గడింపుచు వెర
వున శరణంబు వేఁడిన నవ్వీరుం డతనిం గావఁ బ్రతిజ్ఞఁ జేసి పదంపడి నీకు భీతిదుం
డెవ్వాఁ డట్టివాని నామధేయం బేమని యడిగిన మీరసిచెప్ప నర్జునుండు మీతోడ
శత్రుభావంబు భజింపఁబడెనని విచారించి మగిడిపురంబున కేగుదెంచి తద్వృ
త్తాంతంబంతయు యుధిష్ఠిరున కెఱింగించిన నతండును దానును గరినగరంబున
కరుగుదెంచి భీష్మాది కురువృద్ధులతో విచారించి నన్ను భవత్సన్నిధానంబునకుఁ
బుత్తెంచునప్పుడు దమమాటలుగా మీకు విన్నపంబు సేయుమని యందఱుం జెప్పినది
గాక ధర్మతనయుండు నాతో నిట్లనియె. ౧౨౬

ఉ. నీకరుణావిశేషమున నీరజలోచన సవ్యసాచి నీ
లోకులఁ జూచి యేమనక లోఁగుచునుండఁడు రిట్టిచోట నీ
వే కినుకన్నరుం బరిభవించినఁ బెంచిన చిల్కఁబట్టి చీ
కాకుపడంగఁ జేయుటయకా మదిలోనఁ దలంచిచూచినన్. ౧౨౭

చ. ఘనముగఁ గోపగించవలదు మాధవ చిత్తమునం దలంపుమీ
మనుజవిభుండు ద్రౌపది యవమానముఁ జేసినవాఁడు వ
న్యసనముఁ బొందెఁ ద్వైతవనమున నుగ్రాసనస్థిన మింతజా
తిగఁ బెగనేల సర్వము సైరించిన దేవుఁడ వీవెయుంగదే. ౧౨౮.
వ అని చెప్పుచున్నదానిని విన్నవించి యుతండు మఱియు నిట్లనియె. ౧౨౯.
క. వనజాక్ష రాజధర్మం । బున శరణాగతునిఁ గావఁ బూనె న్యాయ
జ్ఞునుఁ డింతకు మునుగంగా । తనయా కృప ద్రౌణిముఖ్య దార్ఢ్యులతోడన్. ౧౩౦.
గీ. ధర్మతనయుండు పెక్కువిధముల నీకుఁ । బ్రియము చెప్పంగ నీవల్కు చేర్చి నేల
యింతమాత్రంబునకు నెనరేల చెఱుచు । కొనఁ దనలకును నామాటవినుము కృష్ణ.
చ. అనవుడు నింత నవ్వి జలజాక్షుఁడు గన్గొనలందుఁ గెంపుఁ జా
యొనగుడ రామసాత్యకిగదాసమబాణులఁ జూచి పాండునం
దనుల నయంబు వింటిరెకదా తమమాట నిజంబు సేయనే
పెనఁగెద రింద్రుఁడున్ విభుఁడు పేర్చిన నా వచనంబు తప్పునే. ౧౩౨.
సీ. నీలాంబరుఁడు నవ్వ నేలఁ బెట్టె గదం గృతవర్మ కన్నులఁ గెంపు సొంపుఁ
దళ్లన తలయూఁచె నసమబాణుఁ డీభుజం బప్పళించెను వేరులార్చె నుగ్ర
సేనుండు చేవైచెఁ జేకితానుని పైని యనిరుద్ధుఁ డుగ్రాకారుఁడయి ముసుఁగు
జారుదేష్ణుండు రోషమునఁ బండ్లు గొఱికె సాంబుఁ డట్టహాసంబుఁ జేసెఁ
బెదవి విఱిచెను సాత్యకి పదిలముగ నొకఁడు । చూచి దృష్టింపకుండె భోజులును యాద
వులును వార్ష్ణేయులును మది నలుక పొడమి । సుబలసుతుఁ బోయి వీరముల్ గొనిరి మిగుల.
క. శౌరి తెలిఁ జేయ సభికులఁ । బేరఁగఁ గని పాండుసుతులు పెలిగన్నుల సొం
పారఁగ మొదవ వదిగన్ । వీరత్వము మెఱయ నిట్లు విన్నఁ జిత్రముగన్. ౧౩౪.
గీ. నెనరు మనసులోన నిలిపి యోచింపఁగదె । సామధానముల ప్రేమతోడ
లోకమెల్ల మెచ్చ మీకుఁ జెప్పంగఁ గాక । బలిమి సూప్ర్య గావలె మీరు. ౧౩౫.
క. సకలాస్త్రకోవిదుండు । దకతానిపుణుడు విరోధి దక్షునసహా
పనుని గనుమోయ శౌర్యా । ధికు నర్జును గెలువఁ గలరె త్రిభువనమున్ దైనన్. ౧౩౬.
వ. అనవుడు సహదేవుండు వాసుదేవున కిట్లనియె. ౧౩౭.
చ. నిజము నిజంబు పాండుధరణీవర సూనులు మీరు మత్త ది
గ్గజములవంటివారు త్రిజగన్నుత శౌర్యనిధు ల్లతారి భూ
భుజులఁ బలీను లుగ్రసురపుంగవ తుల్యులు నా హనాగ్రము
ట జగమెల్లఁ గనుఁ బరాక్రమ తటాకము వలుమాఱును నెంచ నేటికిన్. ౧౩౮.

చ. ఘనబలుఁడైన యాగురుఁ డొకండు నదీతనయుండుఁ గుంభజుం
డును ధృతరాష్ట్ర భూవర తనూజులు భానుసుతుండు వాయునం
దనుఁడును ద్రోణజుండు వసుధావరులుం దమ లావుమీఱి వే
కినిసిన నాస్పపాలు రణకేళిఁ జలంబునఁ గావకుందురే ౧౩౯

వ. అనిన బలభద్రుండు వక్రక్రోధారుణితలోచనుండై సహదేవుం గటాక్షించి కృష్ణున కిట్లనియె.

చ. అనఘ భవద్భుజాబలమహత్త్వ మెఱుంగని వారిరీతి ని
ట్లనియెద రర్జునుండును దృఢాకృతి నీ ఘనరోషవహ్నికిం
గనుఁగొన ధార్తరాష్ట్రులనఁగా సరిదుద్భవ కుంభజాత భీ
మ నకుల మిత్రసూనులన మాకొకలక్ష్యమె యెన్నిభంగులన్. ౧౪౧

చ. ఘనతర దివ్యబాణములకండవ శౌర్యము రేవ యైన య
ర్జునుఁడు భవద్విరోధి నృవరుం గరుణించెను నీప్రతిజ్ఞ యూ
ను నలిననేత్ర యంచుఁ దగ నోటికివచ్చినరీతి నాడఁగా
మనసుగలంగె నీపలుకుమాటలు మాకు రుచింప వేవియున్ ౧౪౨

శా. హేలిం గేలఁ దెమల్తునో జగము లీరేడు న్వడిం ద్రుంతునో
వ్యాళాధీశ సమాన మత్పృథుల బాహాలాంగలాగ్రంబుచేఁ
గేళిన్ సప్తసముద్రనీరములు నాకెంజేతికిం దెత్తునో
యీలోకంబునఁ గల్గు రాజులనఁగా నేనెక్క తర్కించినన్. ౧౪౩

వ. అనుడు సీరపాణికిఁ జక్రపాణి యిట్లనియె ౧౪౪

గీ. నాసహాయంబు లేకున్న నరుఁడు నరుఁడు। నాసహాయంబుగలిగిన నరుఁడు హరుఁడు
ఇత్తెఱంగెల్ల భీష్మాదు లెఱిఁగి యెఱిఁగి। యేలచేసిరి యుప్పని బేలలగుచు. ౧౪౫.

వ. అనుటయు సహదేవుం డదరిపడి యిట్లనియె. ౧౪౬.

సీ. ద్రోణుని పంపున ద్రుపదుఁ దెచ్చినయప్పు డబ్జాక్ష నీసహాయంబుగానె
దారుణ మత్స్యయంత్రంబేయఁగా నప్పు డబ్జాక్ష నీసహాయంబుగానె
పాంచాలికై మహీపతులగెల్చినయప్పు డబ్జాక్ష నీసహాయంబుగానె
సింధుదేశాధీశు సైంధవుగెల్చునాఁ డబ్జాక్ష నీసహాయంబుగానె
యేల యీమాటలాడంగ నింద్రసూతి। యొకసహాయంబు గోరునే యుగ్రమైన
గాండివంబును గపదౌనల పాండురాశ్వ। విమలరథమును దేవదత్తమునుఁ దక్క.

వ. కావున జగదేకవీరుండును నసహాయశూరుండును నగు గాండీవితోడ భండనంబు
సేయ నాఖండలాదు లోపరనినఁ దక్కినవారలం జెప్పనేల యదియునుంగాక
యతని సూరెలనున్న మహావీరవరుల నెన్నెద నవధరింపుము ౧౪౭.

చ. చతురంబోధిపరీత భూవలయ రక్షాదక్ష బాహాబలో
ద్ధత రాజన్యసమూహ శుష్కగహనోద్యద్దావవహ్నిచ్ఛటా
యిత శాతోగ్రకుఠార భార్గవమదాహిస్తంభనోదగ్ర మాం
త్రిత మౌర్వీరవ భీష్ము భీష్ము ననివారింపంగ నీశక్యమే. ౧౪౯.

° దివ్యాస్త్రచ్ఛట ఘోరసంగరకళా దిష్టాంతదక్షుండు గౌ
రవ్యాచార్యుఁడు మేరుధీరుఁ డరివీరక్షోణిభృద్వజ్రి భూ
రివ్యాళాధిప కోపనుం డతిరథశ్రేష్ఠుండు ద్రోణుండు శ
స్త్రవ్యాహారము సూప నిల్వఁగలవారే వీరలున్ శూరులున్. ౧౫౦.

చ కృపుఁడను పేరుగాని రణకేళి మెయిం దలపోసిచూడ ని
ష్కృపుఁ డతులప్రతాపుఁడు వశీకృత దివ్యశరుం డజేయుఁ డు
గ్రపుఁదఱి వానిఁ బ్రోలఁబడి రా విధియు న్మనఁజేయఁజాలఁ డ
ట్టి పురుషవర్యు గెల్వఁగలఁడే యొకఁడైన మురారి వీరిలోన్. ౧౫౧

మ నిటలాక్షాగ్నిశరంబులై మెఱయు నిర్భిద్రప్రభావంబు మి
క్కుటమై ప్రాలఁగఁ గొండనాఁదగు మహాకోదండమెక్కించి తాఁ
జటులక్రీడ యొనర్చు రుద్రుఁడన నశ్వత్థామ సూపట్టు ని
చ్చటివారెల్లను గెల్వకుండుదురె వాచాప్రౌఢిసైనం దగన్. ౧౫౨.

మ. ప్రళయార్కస్ఫుటబింబమై మొగమునం దోఁపన్ జూపులన్ వహ్నికీ
లలు గ్రమ్మంగఁ గృతాంతదండమనఁ గేలన్ దండమొప్పంగ మూఁ
క పైమారిమసంగి భీముఁడు మహోగ్రక్రీడ సూపంగ నీ
పలరక్తంబులు మీఱ నవ్విభుఁ దలంపన్ జూడఁగా నేర్తురే. ౧౫౩.

మ బక దైతేయుని ప్రాణముల్ వెఱికి శుంభద్లీలమై యాహిడిం
బకు భంజించియునైన చేతికని వావంజాలలేనైతి నిం
కొక ఘోరాహవకేళి గల్గవలెనంచు విజ్ఞ నా వాయుపు
త్రకుఁ డేవేళను నూరు నట్టివని దాఁదానయ్యె నీచేఁతలన్. ౧౫౪.

క గద తుండంబు భుజంబుల । పొదలెడు కుంభకులు దంతముల దంతరుచుల్
ముదమొసఁగ సుయోధనుఁడను । మదకరి వాహినిని గ్రమంబునఁ గలఁచున్.

క స్వర్ణాగధీరుఁ డుగ్ర । స్వర్ణనగోద్ధతుఁడు వైరిజనవనదహనా-
దగ్నోగ్రాశి గభీరుఁడు । కర్ణుఁ డతనిఁ బ్రోల నిల్వఁగలరా వీరల్ ౧౫౬

శా. మాయాజాలవిధాన ధీమహితుఁ డస్మత్సైన్యదక్షుండు ద్రో
ఘాయత్తాత్ముఁడు దివ్యబాణనిధి దైత్యాధీశ లోకాధిపా

జేయుం బిద్ధసమిద్ధరంని విశిఖాస్త్రీతుండు ధీయాత్మజుం
డాయోధాగ్రణి ప్రోల నిల్వఁగఁ దరంబా నీకులో సేరికిన్. ౧౫౭.

క. శల్యుఁడు నిహితాహితవా। త్సల్యుఁడు విజయప్రదోగ్ర శస్త్రాస్త్రకళా
కల్యుఁడు రణవిషమాంబక। తుల్యుఁడు సంగ్రామమున్న దోలఁగునె యెందున్

వ. మఱియును. ౧౫౮

సీ. ద్రుపదుఁ డాయోధన నిపుణుఁ డాతనిసూను లంతకంబెపు ఘనులాహవమున
విరటుండు సంగరవీరుఁ డాతనికంటె బాహ్లీకుఁ డలి భుజాబలుసునుండు
సోమదత్తుఁడు రణోద్దాముఁడు భూరిశ్రవుండు భండనమున దండిమగఁడు
భగదత్తుఁ డరిమానభంజనుఁడు సుదక్షిణుఁడుఁ గేకయులును నీలుఁడు యవనుఁడు
శకుని విందానువిందులు శౌర్యనిధులు। రుక్మియును ధృష్టకేతుండు రూఢయశులు
పాండ్యనాథుండు సింధుభూపతియుఁ జూడఁ। జిచ్చుకబళింతురన నాజిఁ జెప్ప నేల

వ. వెండియు దుశ్శాసనాది ధార్తరాష్ట్ర కుమారవర్గంబును నంగ వంగ కళింగ బంగాళాది నానాదేశాగత రాజపుంగవులును సముద్రంబులు గలంచి యుద్వృత్తనఁ గులవర్గంబులు పెకలించి యవ్విజయుని ప్రతిజ్ఞ నిలువఁబోని మదంబున దమ్ముఁ దమ్ము నెఱుంగకయున్నవా రదిగావున. ౧౬౧.

సీ. కపికేతనంబు భీకరతఁ బోఁపకయున్న తోడరి గాండీవ మెక్కుడకయున్న
పటుతర శరపరంపరలు పర్వకయున్న బాంధవుల్ ధరణిపైఁ బడకయున్న
రక్తవాహినులు ఘోరముగఁ బాఱకయున్న సకలబలంబులుఁ జాకయున్న
యాదవు లుగ్రబాణాగ్నిఁ గ్రాఁగకయున్న ధృతి వాహినీశులు తెగకయున్న
దేవదత్తగవంబు వీతేరకయున్న। తెల్లగుఱ్ఱపుఁ గొండములతేరు రాక
యున్న విజయుండు గాచిన యన్నరేంద్రుఁ। గావ శక్యమె బుద్ధులుగావు కృష్ణ.

ఉ. లావును శస్త్రసైపుణబలంబునుఁ జూచిన మాను నీకునున్
వావిరి మేదినీధరలవంబుల యంతర మీనిరోధ మే
లా వసుధేశుఁ జంపెడు చలంబు హరింపుము సేంతగాన ల
క్ష్మీవర కాదయే నిశుపనీలను హర్మ్యముగాల్చినట్లగున్. ౧౬౩.

వ. అని పల్కు సహదేవుపల్కులు ములుకులచందంబునఁ గర్ణరంధ్రంబుల సోఁకిన.

గీ. తోఁకద్రొక్కిన భుజగేంద్రు వీఁక సటలు। గుదిచి పెళకిన సింగంబు కొదమమాడ్కి
దండతాడన కుపితోగ్ర పుండరీక। భంగిఁ గృష్ణుండు రోషించి పలికె నిట్లు. ౧౬౫.

క. వినవోయి ముసన్నక చతు। ర్ధనుఁ జంపెదనంటి నిపుడు ధర్మతనయు నె
క్కుని ఢించి సంగరస్థల। మున నందలఁ ద్రుంతుఁ జక్రమునఁ జిత్రగతిన్. ౧౬౬.

కం. అని ప్రతిజ్ఞసేయ నఖిలలోకంబులు । వడఁకె గిరులు గూలె వార్ధు లింకెను ఋక్ష-
లురిలె భ్రమసి సోమసూర్యులు ద్రోవలు । దప్పనడచి రింద్రతనయ తనయ ౧౬౭

వ. అయ్యెడ సహదేవుండు పోయి వచ్చెదనని బలభద్రాదులకు నెఱింగించి కొలువుకూటంబు
వెడలి వచ్చి రథారోహణంబు గావించి రయంబునఁ గరినగరంబున కరుగుదెంచి

గీ. సకలరాజన్యులును బంధుజనులు సతులుఁ । బాండవేయులుఁ గెలఁకుల బలసి కొలువ
విదురసంజయు లిరుమేలఁ గదిసి నిలువ । నున్న ధృతరాష్ట్రుఁ గనుఁగొని యుచితభంగి

క. పలికెన్ సహదేవుఁడు చా । నెలకొని ద్వారకను నేగి కృష్ణుననిన మా
టలచందము నందుల కతఁ । డలిగి ప్రతినచేయుటయు బలాదుల తెలుఁగున్

వ. ఇట్లు పలికిన యనంతరంబ. ౧౭౧.

క. కినుక దలిర్పఁగ దుర్యో । ధనుఁడున్ దుశ్శాసనుండుఁ దగ దోర్దర్పం
బునఁ బలికి యిపుడ కదలుద । మని తమకించుటయు భీష్ముఁ డను వారింతోన్.

వ. మీర లిక్కార్యంబెఱుంగరు నిలుపుండని వైచిత్రవీర్యు నుద్దేశించి యిట్లనియె.

సీ. ధర్మనందన సుయోధను లీచతుర్ధనరక్షణార్థంబుగా రాజవరుల
బంధుల మిత్రుల గంధేభ సైంధవస్యందన భటుల నందందఁ గూర్చి
రనఘ యీపెన్మోన నష్టాదశాక్షౌహిణీసంఖ్య యయ్యె దీని నిదలంపఁ
గావఁ గృష్ణునితోడఁ గయ్యంబు సేయంగ మనయోధులందు నర్జునుఁడు గాని
తక్కొరుం డింతభారంబు తలను దాల్చ । వాఁడు రేఁడది గావున వాహినీప
తిత్వమున కీక్షణంబ మరుత్వదాత్మ । జాతుఁ బట్టంబు గట్టుట చాలమేలు. ౧౭౪.

వ. అనిన నగుంగాక యనిరా నంత నావివ్వచ్చుం డాదేవవ్రతున కిట్లనియె ౧౭౫

మ. అనఘా యిట్లని యానతీయఁ దగునే యోధాగ్రేసరస్ఫూర్తి మిం
చిన మీరున్ గృపుఁడున్ ధనుర్గురుఁడు రాజీవాప్తసూనుండు రా
జును భీముండును ద్రోణజుండు సకలక్షోణీశులు న్నిండి యుం
డినచో నా కభిషేకవైభవము దండింబూనఁ గర్తవ్యమే. ౧౭౬.

క. వీరలలోపల నొక బలు । వీరుం డొండెను త్రిలోకవిఖ్యాతుఁడవై
మీఱిన నీవొండెన్ సే । నారాజత్వంబు దాల్చిన న్మేలరయన్ ౧౭౭.

క. ఏనును నా నేర్చిన నా । దానవ రిపుతోడఁ బోరెద న్మీరున్ దే
వానీకము ననుమెచ్చఁగ । నానా శస్త్రాస్త్రముల రణస్థలి ననినన్. ౧౭౮.

వ. భీష్ముం డిట్లనియె. ౧౭౯.

గీ. అనఘ నీమాట యట్టిదయగు నిజంబు । వినుము వీరలనెల్లఁ గాదనుటగాదు
సకలవైరులయని యొక్కచందమంబు । సోదరునితోడ రణము వేఱొక్కవిధము.

వ. కావున నీచతుర్థసుం గావను గృష్ణుని కెదురించను నీవ సమర్థుండవు నీవిటుండన యుధిష్ఠిర దుర్యోధన దుశ్శాసన శకుని సైంధవ ద్రుపద విరాట ఘటోత్కచులును ధృష్టకేతుండును సుదక్షిణ పాండ్య భగదత్తులును గేకయు లేవురును నీలుండును రుక్మియు శల్యుండును విందానువిందులునుగూడఁ బదునైనమండ్రు నక్షౌహిణీపతు లయ్యెదరు వీరలు నేనును గురు కృపాశ్వత్థామ కర్ణ బాహ్లిక సోమదత్త భూరిశ్రవులుం దక్కిన యోధవీరులును సంగరంబున నీచెప్పినరీతిన తిరిగెదమనిన నయ్యర్జునుం డియ్యకొని నాకు సారథియుం జక్రరక్షకులును మహాయోధులు గావలయుననిన నతం డమ్ముప్పుర విచారించి యమసుతు నక్షౌహిణీపతిత్వంబునకు నియమించి శల్యు సారథ్యంబునకు నియ్యకొలిపి చక్రరక్షకత్వంబునకు నుడంబడిన నుత్తమౌజుండును యుధామన్యుండును నట్లగాకయనిరంత ౧౮౧

గీ. ఉత్తమంబైన యభిజిన్ముహూర్తమునను । భూసురాశీర్వినాదంబు బోరుకొనఁగ
జాహ్నవీనీరములచేత సవ్యసాచిఁ । జిత్తమలరంగ నభిషిక్తుఁజేసి మఱియు. ౧౮౨

వ. ఇట్లు సకలాక్షౌహిణీ పతిత్వంబునకు నయ్యర్జును నభిషిక్తుంజేసి మున్నుచెప్పిన పదునైనమండ్ర నేకైకాక్షౌహిణీనాయకత్వంబునకు నియోగించి యంత వృత్తాంతంబు నెఱింగించిన నాలగంబు చాలించి యందఱ ననిపి ధృతరాష్ట్రుం డభ్యంతర మందిరంబునకరిగె నెల్లవారలుఁ దమ తమ విడుదులకేగి సుఖంబుండిరని శుకయోగీంద్రుం డిలావంతునకుఁ జెప్పిన మీఁదటివృత్తాంతంబేమని యడుగుటయు.

శా. మందారద్రుమ మంజరీస్రుత సుధా మాధుర్యవాగ్ధుర్య స
ద్బృందాంభోరుహ పద్మమిత్ర రిపు భూభృన్మంత్రి మంత్రక్రియా
సందోహాంబుధర ప్రభంజన కళా సర్వజ్ఞ మీనేక్షణా
కందర్పాప్రతిగండభైరవ సమగ్ర శ్రీ ధనాధీశ్వరా ౧౮౪

క. హరిదంత దంతిదంత । ద్విరసన పరివృఢవియన్నదీ శశి నాగా
భరణ సితాభ్రసితాభ్రా । మర భూరుహచారుకీర్తి మన్మథమూర్తీ ౧౮౫

స్రగ్విణి. మోదయాపాత్ర సంపద్ధరామండలా । మోదయాత్యోద్భవా ద్మాసురాఖండలా
హ్లాదినీ భాను దివ్యత్విషాపానలా । హ్లాదినీ రాడ్గభీరా ద్విడద్బానిలా ౧౮౫

గద్యం. ఇది శ్రీమత్కౌండిన్యగోత్రపవిత్ర చరికొండ తిమ్మనామాత్యపుత్ర సకలవిద్యాపారీణ శతఘంట సురత్రాణ సుకవిజనవిధేయ ధర్మయ నామధేయ ప్రణీతంబయిన చిత్రభారతంబను పురాణకథయందు షష్ఠాశ్వాసము.

సప్తమాశ్వాసము.

క. శ్రీకర నిరుగోత్రాబ్ధి సు । ధాకర నతరాజ మకుటతట ఘటితమణి
శ్రీకర మణిమయ పదయుగ । భీకర రిపుగోత్రవజ్ర పెద్దామాత్యా ౧

వ. అవధరింపుము మృదుమధుర వచనరచనాపరితోషిత మునిజాతుండగు సూతుండు హరికథా శ్రవణోల్లాసులగు శౌనకాదులకు నిట్లనియె నట్లుండయుం దమతమ నివాసంబుల నున్న యంత నర్జునానుమతంబున దుర్యోధనుండు సకలసైన్యంబుల వారలఁ గురుక్షేత్రంబునకు నడువుండని చెప్పించి ప్రస్థానభేరి సలుపించిన. ౨

సీ. పటుగదాతాడితఘటముచందంబున బ్రహ్మాండభాండకర్పరము వగిలె
ఝంఝూనిలాధూత శాఖిశాఖలభంగిఁ గులవసుంధాధరంబులు చలించె
గిలయకాలానల విస్ఫులింగములన నుక్కుమ్మడిని మింటఁ జుక్కలురిలె
వజ్రసాధ్వసమున వాపోవుకైవడిఁ జక్రవాళము ప్రతిస్వనము నీనె
(చెఱువులు నిదాఘమున నెండు) తెఱఁగు మీఱి । జలధులంతంతకును మంపు జాలు నించె
ధరణిఁ జక్రంబుకైవడిఁ దిరుగఁ జొచ్చె । గౌరవేంద్రు ప్రయాణభేరీరవమున. ౩

వ. ఇవ్విధంబునఁ బ్రయాణభేరి నెలంగిన యమ్మఱునాఁడు ప్రభాత సమయంబున. ౪

గీ. సకల సేనాధిపతులును సంభ్రమమున । సంగరోచిత శృంగారభంగి మెఱసి
డెందముల సంతసంబు వాటించి జవము । మీఱి యంతంత సన్నద్ధులైరి యధిప ౫

వ. అర్జునుండునుం బరిమిత పరిజనంబుతో నంతిపురంబునకుం జని గాంధారీ ధృతరాష్ట్రులకును విజయ సంజయులకును నెఱింగించి తదనుమతిగొని వెడలి భూసురాశీర్వాదంబులును మంగళపాఠక గీత రవంబులును వందిమాగధ జయజయస్వనంబులును శంఖ భేరీ మృదంగారావంబులును దుములంబులై రోదసినిండ దివ్యరథారూఢుండై యుదయాద్రిపైఁ బొడకట్టు చండభానుండునుం బోలె భీష్మ ద్రోణ కృపాశ్వత్థామ కర్ణ గాంధారరాజ రాధేయాదులుం జతుర్ధనుండును యుధిష్ఠిరాది సోదరులును దమతమ చందంబులు మెఱయ సామజ సైంధవ స్యందనారూఢులై తోడరా నిజరాజధానియగు హస్తిపురి నిర్గమించె నప్పుడు ౬

చ. పిడుగులు సల్లడంబడియెఁ బెల్లుగ నెత్తురువాన వట్టె మి
న్నడరెఁ దురంగపుచ్ఛముల నగ్నికణంబులు రాలెఁ గైదువుల్
పొడిపొడియయ్యె మత్తగజపుంగవగండ మదాంబుధారలున్
దొడిఁబడి యింకె సైనిక ధనుర్ధరు లాత్మ భయంబు నొందఁగన్ ౭

వ. ఇట్లు మహోత్పాతంబులు గనుంగొని యగ్గాండీవి శాంతనవానుమతంబునఁ దచ్ఛాంతివిధానంబు గావించి నడచిన యవసరంబున. ౮

సీ. మత్తావణ గండమండలీనిస్సరద్దాన ధారల సముద్రములు పొంగ
నాశిరభరణ గంధర్వోరుఖురోద్ధూత ధూళిచే గగనసింధువు గలంగ
నిష్ఠురస్యందన నేమి ఘంటానినాదముల హేమాద్రిశిఖరములు వడఁక
పరభయంకర వీర బలబాహుప్రధీధితులచేఁ జండాంశు దీప్తిపొదల
విజయ దుందుభి కాహళ వేణు శంఖ । మురజఢక్కాపణవ ఢక్కాసమూహరావ
మఖిలదిక్కులు నిండ బ్రహ్మాండమగల । సేన లరుదెంచె నా కురుక్షేత్రమునకు ౯

క. పాండవులుఁ గౌరవులు భీ । ష్మండును ద్రోణుండు ద్రుపదముఖ్యులు నచటన్
మండిత నివాసములయం । దుండిరి జయకాములగుచు సుచితప్రీతిన్ ౧౦.

వ. అంత నర్జునుం డాత్మస్కంధావారంబునకు రక్షగాఁ దూర్పున ధృష్టకేతుని నాగ్నేయంబున విందానువిందులను దక్షిణభాగంబున సుదక్షిణుని నైరృతి ప్రదేశంబున నీలునిఁ బశ్చిమస్థలంబునఁ గేకయులను వాయవ్యంబున వంగాధీశ్వరుని వారి మధ్యంబునఁ బాంచాలరాడ్మత్స్యవల్లభులను నియమించె నంతకమున్న సుయోధననియోగంబునఁ బనులవారును సకలపదార్థంబులు వలయువారలకు నొసంగుచుండి రెల్లజనంబులు సంతోషభరితాంతఃకరణులై యుండిరని చెప్పి వెండియు నిట్లనియె. ౧౧.

క. అనవుడు శుకయోగికి న । ర్జునసూనుం డనియె నా కురుక్షేత్రమునం
దనికై పాండవులుండిన । వనజాక్షుం డెవ్విధమున వచ్చె నచటికిన్ ౧౨

గీ. అనుడు శుకయోగి యయ్యర్జునాత్మజాతు । తోడ నిట్లనుఁ బాండుపుత్రులు శమంత
పంచకంబున నుంట యాప్తచరులెఱుంగ । విన్నవించిన నయ్యెడ విభుఁడు నవ్వి.

వ. కొలువుకూటంబున కేతెంచి బలభద్రసాత్యకి ప్రముఖులఁ బిలిపించి వారలతో నిట్లనియెఁ జతుర్ధన రక్షణార్థం బర్జునునకు సహాయులై యవంతివిభులగు విందానువిందులును విదర్భాధిపతియగు రుక్మియు యవన పాండ్యాధీశ్వరులును గాంభోజపతియగు సుదక్షిణుండును జేదిపతియగు దృష్టకేతుండును గేకయమహీశు లేవురును బ్రాగ్జ్యోతిషాధీశుండగు భగదత్తుండును బాంచాలపతియగు ద్రుపదుండును రాక్షసరాజేంద్రుండు నాదిగాఁగల నానాదేశాగత రాజన్యబలంబులు పదునాల్గక్షౌహిణులును ధర్మజ సుయోధనుల మూలబలంబులు నాలుగక్షౌహిణులును గూడఁ బదునెనిమిదక్షౌహిణులయ్యె నంతటికి నర్జునుం డధిపతియై భీష్మ ద్రోణ కృపాశ్వత్థామ కర్ణ బాహ్లిక సోమదత్త భూరిశ్రవులు మొదలుగా సమస్తయోధులుం గొలువఁగఁ గురుక్షేత్రంబున కేతెంచియున్నవారు మన మచ్చటికిఁ బోవవలయు వారల వారలకు సమానులయిన మన యోధుల నేర్పఱచెదనని హలాయుధున కిట్లనియె. ౧౪

కొటికెలపూడి - వేంకటకృష్ణకవి.

ఇతఁడు శ్వేతాచల మాహాత్మ్యమను మూఁడాశ్వాసముల గ్రంథమును రచియించి, బొబ్బిలి పురాధీశ్వరుఁడగు రాయణప్ప రంగరాజున కంకితముచేసెను. ఈకవి వైదికబ్రాహ్మణుఁడు, ఆపస్తంబసూత్రుఁడు; హరితసగోత్రుఁడు; శివరామ పౌత్రుఁడు; వేంకటరామపుత్రుఁడు. కృతిపతి తన్నుఁగూర్చి పలికినట్లు కవి తన గ్రంథములో నిట్లు వ్రాసికొనియున్నాఁడు—

మ. నను శ్రీమజ్జనకాత్మజాధిప పదన్యాసప్రఫుల్లాంతరం
గుని వాణీ కరుణాకటాక్ష కలనాంకూర త్సుధామాధురీ
వినుతాంచ త్కవితాప్రతోషిత మహావిద్వత్కవిగ్రామణిన్
ఘనకార్తాంతిక తాండిలేయుఁ గడువేడ్కం బిల్చి తానిట్లనెన్.

చ. హితులు మదన్వవాయజులకెల్లఁ బురోహితు లార్యలోకపా
లిత కవితాప్రకల్పిత దిలీపచరిత్ర ముఖోజ్జ్వల ప్రబం
ధతతులు హారికాగ్రణు లుదారగుణాన్వితచిత్తు లస్మదా
శ్రితులు సమస్తసూరినుతశేముషు లెన్నఁదరంబె మిమ్ములన్.

సీ. ధీరత మేఘసందేశంబు తెనిఁగించి ప్రీతి దిలీపచరిత్రమనెడు
గొప్ప ప్రబంధంబుఁ జెప్పి శ్రీరాముల కర్పించితివి మున్ను నేర్పుమీఱఁ
గార్తాంతికులు మెచ్చఁగా శ్రీపతి గ్రంథగతిని మానుకజాతకము లిఖించి
మాకొసంగితి విప్ర డేకాగ్రచిత్తత నుచితంబుగఁ దెనిఁగించుచున్న
కూర్మమాహాత్మ్య మొసఁగుము కూర్మి మాకు। రమ్యచారిత్ర వేంకటరామపుత్ర
కీర్తితౌదార్య వేంకటకృష్ణమార్య। యనుచు బహుమతిచేయ నాహ్లాదమునను.

కృతిపతి పూర్వులు సర్వజ్ఞసింగమనాయని సంతతివారయిన రావుకులజులయినట్టును, వారిలో లింగప రంగరాయఁడు బొబ్బిలిసంస్థానమును స్థాపించినట్లును, కవి యీ క్రిందిపద్యములలోఁ జెప్పియున్నాఁడు—

మ. హరిపాదంబునఁ బద్మనాయకులు గంగాసూతులై యుద్భవిం
చిరి తత్పాదజాలం దతిప్రబలులై శ్రీ రావువంశ్యుల్చెలం
గిరి తద్రావు కులీనులందలరె గాంగేయస్తుతౌదార్య శౌ
ర్య రసోపేతుఁడు రాజశేఖరుఁడు సర్వజ్ఞుండు సర్వజ్ఞుఁడై.

క. ఆ లలితాన్వయ సంభవుఁ। డై లింగప రంగరాయఁ డలరె నిజభుజా
ఫేలాసి దళిత రిపు నృప। ఫాలస్థలస్ఫురత్కపాలుం డగుచున్.

క. బెబ్బులి రిపునృపగజములకు । గిబ్బల కితఁడంచు జనులు కీర్తింపఁగ బా
బొబ్బిలిపట్టణమేలెడు । నబ్బురుఁడగు రంగపావనీవరుఁ డెలమిన్.

బొబ్బిలి చినరంగారాయనికి దత్తపుత్రుఁడును కృతిపతియు నైన రాయణప్ప రంగారాయనింగారు ౧౭౧౧ వ సంవత్సరము మొదలు ౧౭౩౦ వ సంవత్సరము వఱకును రాజ్యపాలనము చేసినందునఁ దదాస్థాన కవియైన యీ వేంకటకృష్ణకవి యిప్పటి డెబ్బది సంవత్సరములకుముందే యీ గ్రంథమును రచియించినట్లు చెప్పవచ్చును. ఈయన కవిత్వమునందు లక్షణదోషములు కొన్ని యున్నను రచన మృదువయి మధురముగా నున్నది. శ్వేతాచల మాహాత్మ్యములోని కొన్ని పద్యము లిం దుదాహరింపఁ బడుచున్నవి—

శా. ఆమాటల్విని భూవిభుండు నిజభార్యన్ సద్వ్రతాసక్తిన్
శ్రీమన్మాధవభక్తికిన్ బొగడి ధాత్రిన్ మోదమత్తుండనై
భామారత్నము పాటిబుద్ధి గణుతింపం బూనఁగా లేం యయా
సోమార్కంబు లపకీర్తిపాలయ్యెననంచున్ లోనఁ జింతిల్లుచున్.— ఆ. ౧.

ఉ. వేరొక భూవరాత్మజుఁడు విద్రుమగుచ్ఛము రత్నకంకణో
దార కరారవిందమునఁ దాల్చి లతాంగి నమస్కరించినన్
భూరి శుభక్రమాకలన బోటి పదాంబుజ మీతెఱంగునం
గూరిమితోడఁ బట్టుకొనఁ గోరెదనంచును దెల్పు కైవడిన్.— ఆ. ౨.

శా. జంబాలుండను మౌని కొన్నిదినముల్ జామాత్వితుండై తదు
ర్విం బుణ్యస్థితియుండి గర్భవతి నారింబాసి స్వర్గంబు చే
రం బోవంగ శమీసమీపమున గర్భస్థార్భకుం బెట్టి నె
య్యం బారఁగఁ జేసెఁ దత్తరుణి దా నగ్నిప్రవేశంబొగిన్.— ఆ. ౩.

మంత్రిప్రగడ - సూర్యప్రకాశకవి.

ఈకవి మాడుగొల్లు సంస్థానమున కృష్ణభూపతిగారి యాస్థానకవి; కృష్ణార్జున చరిత్రము ను రెండాశ్వాసముల ద్వ్యర్థికావ్యమును సీతారామచ యాఱాశ్వాసముల ప్రబంధమును భీమలింగ శతకమును రచియించెను. యీయన వేల నియోగిబ్రాహ్మణుఁడు, హరితసగోత్రుఁడు, ఆపస్తంబ శరభరాజామాత్యపుత్రుఁడు. ఈయన నలువది సంవత్సరముల క్రిందటఁ గాలధర్మ నొందెను. ఈయన కవిత్వము మృదుమధుర పదగుంభితమయి మనోరంజకముగా

...ండును. కవితారచనను జూపుటకయి యీకవి గ్రంథములలోనివి కొన్నిపద్యము
లుదాహరింపఁబడుచున్నవి—

కృష్ణార్జున చరిత్రము.

మ. రమణీ నీ గుణరూపసంపదకు లో రంజిల్లి గోపాలకా
దమితారాతి విదారి తామరసపత్రాక్షుండు కాంత్యుజ్జ్వల
త్కమనీయాకృతి రాజదర్జునసమాఖ్యాశాలి ధీరుండు డా
సుమనోరత్నము నీయధీనమగుచున్ శోభిల్లఁజేసెం జుమీ.— ఆ. ౧.

చ. కుతలమునందు భాగ్యమునకుం దగు కార్యము చేయునంత వి
శ్రుతయశయౌ సుభద్ర కరిసూదన విక్రముఁడైన గోపరా
ట్సుతునకు సమ్మతంబుగ విశుద్ధ గుణాకర భూరిపుణ్యక
వ్రతమొగిఁ జేయఁగాఁదగు వివాహమహోత్సవ మాననం బ్రజల్.— ఆ. ౨.

సీతారామచరిత్రము.

శా. ధాత్రాదిక్రతుభుగ్వరుల్ ఘన తపోధారేయమౌ నీదు చా
రిత్రంబెన్న నశక్తులే జడుఁడ వర్ణింప న్సమర్థుండనే
పుత్రీభూతసరస్వతీధవసితాంభోజాక్షరుద్రుండ వో
యత్రీ యత్రివిగాక నీకు సరియే యన్యాగ్రజన్మాగ్రణుల్.— ఆ. ౩.

చ. కనకకురంగమేల వనిఁ గన్పడెఁ గ్రక్కున దానిఁ దేరఁ బొ
మ్మని పతి నేలపల్కితి నహమ్మతి నా రఘుభర్త దానివెం
టను జననేల యగ్రజుని డాయఁగ లక్ష్మణు నేలపంపితిన్
జనవరుఁ బాసి యే నిచటఁ జావఁగ నిన్నిపొసంగె దైవమా.— ఆ. ౪.

చ. నను శరణంబొందినన్ దనుజనాయకు రావణునైనఁ బ్రోతు నీ
తనిఁ గురుణించుటెంట శపథంబిదిగావున మీరలేగి చ
య్యనఁ గొనిగండు వీని కభయంబు నొసంగితినన్న భానునం
దనుఁడు కృపాంబురాశియగు దాశరథిం గని పల్కె నమ్రుఁడై.— ఆ. ౫.

భీమలింగశతకము.

క. తత్పురుష బహువ్రీహుల । సత్పురుషులు రామదాసశబ్దార్థమునన్
ద్వంద్వపరముగఁ జెప్పుదురు జ । గత్పావన భీమలింగ కలుషవిభంగా.

క. ఏ సురవరులందైనను । నీసామర్థ్యంబుగలదె నిఖిలాధీశా
దాసీకృత జననీకృత । కౌసల్యా భీమలింగ కలుషవిభంగా.

గోదూరి - వేంకటాచలకవి.

ఈకవి స్కాందపురాణములోని శివరహస్యఖండమును తెనిఁగించెను. ఈతఁడు బాలసరస్వతియను బిరుదాంకముగలదు. ఈతఁ డారువేల నియోగిబ్రాహ్మణుఁడు; ఆపస్తంబసూత్రుఁడు; కాశ్యపసగోత్రుఁడు, ఎల్లనామాత్యపౌత్రుఁడు, శంకరామాత్యపుత్రుఁడు. ఈ శివరహస్యఖండము శ్రీ ముసురు ముళువాగిళు ప్రభుని కంకిత చేయఁబడినది. ఇతఁడు బళ్లారి ప్రాంతములయందుండిన లింగబలిజ ప్రభువని తోఁచుచున్నది. కృతిపతియొక్క పూర్వులలో నొకనిని వర్ణించుచు

క. ధరణిస్థలి నాపరశివ । చరణోద్భవులందు సకలసామ్రాజ్య రమా
భరణుఁడు వీరనృపాలుఁడు । వరభింగకగోత్రుఁ డగుచు వర్ధిల్లెఁ గడున్.

అని కవి యతనిని శివపాదోద్భవకులజునిఁగాఁ జెప్పినందునఁ దద్వంశము శైవశూద్రవర్గమని చెప్పవచ్చును. కృతిపతియొక్క పితామహుని మాతామహుఁడై చిక్కరాజను నామాంతరముగల ముళువాగళు నృపాలు నీ క్రిందిపద్యములలో మధురాపురీశ్వరుని జయించినట్లును శ్రీ వేంకటపతిరాయలకాలములో నుండినట్లును వర్ణించియున్నాఁడు—

మ. ప్రకటారాతి విదారితార్గళ భుజాప్రావీణ్య మింపార వా
రక యొంతే మధురాపురీవిభుని దర్పంబెల్ల వారించి భూ
రికృపాణోద్ధతిచేత వేంకటపతిశ్రీరాయసన్మాన్యుఁడై
చికరాజాఖ్యవహించె భాసురజయ శ్రీధుర్యుఁడై వేడుకన్.

క. ఆముళువాగళు నృపతి ధ । రామండలిఁ గీర్తిగాంచె రాజత్కార్యో
ద్దామ బలాహార్య జయ । స్తోమ మహైశ్వర్యధుర్య శీలాన్వితుఁడై.

సీ. ఏధన్యు నిర్మలబోధాంతరంగంబు రంగంబు పార్వతీరమణపతికి
నేనరేశ్వరు కరాన్విత చంద్రహాసంబు హాసంబుఁ జేయు వజ్రాయుధంబు
నేరసజ్ఞునికీర్తి శారదామోదంబు మోదంబు హరిదంతములకుఁ గూర్చు
నేసుధీపతుని భాషాసుధాసారంబు సారంబు బుధజనశ్రవణములకు
నతఁడు చెలువొందు హాటకాహార్య ధైర్య
సహితుఁ డనివార్య శౌర్యమాంసలభుజుండు
దాన గాంభీర్య సౌందర్యమాననీయ
సుప్రభావుండు ముళువాగళుప్రభుండు.

ఈపద్యములవలనఁ గృతిపతి పూర్వులు విజయనగర సంస్థానాధీశ్వరుల సేనాపతులయుండి ప్రభుత్వము సంపాదించిరనిమాత్రమే కాక కవికాలమును సహితము నిర్ణయిం

చ్చును. వేంకటపతిరాయలు ౧౫౮౬ వ సంవత్సరము మొదలుకొని ౧౬౧౪ వ సంవత్సరము వఱకును రాజ్యము చేసినవాఁడగుటచేత నాతనికి నాలుగుతరముల తరువాతనున్న కృతిపతియుఁ గృతికర్తయు ౧౭౦౦ వ సంవత్సరప్రాంతముల యందున్నట్టు నిశ్చయముగాఁ జెప్పవచ్చును. ఇంతేకాక యాంధ్రకస్తుతిలోని యీ క్రిందిపద్యములోఁ బింగళి సూరన్నను బూర్వకవినిగా నభివర్ణించుటనుబట్టికూడఁ గవి యాధునికుఁడని చెప్పవచ్చును—

సీ. చతురాస్యుఁడనఁగను జగతివాగనుశాసనప్రౌఢిఁ జెలువందు నన్నపార్యుఁ
గుండలీంద్రుఁడన నఖండమేధాస్ఫూర్తి నలరారు తిక్కనయజ్వమణిని
నచ్యుతైకసమాఖ్య నంచితవరధార ప్రకటించు శ్రీనాథ సుకవివరుని
సన్మార్గులన సుప్రసాదతేజంబులఁ బరిఢవిల్లెడు సోమభాస్కరులను
భూరి సత్కళాద్విజరాజుఁ బోతరాజు। శుభమనోరథుఁ బింగళి సూరవిభుని
మఱియు నాంధ్రోక్తివిశ్వనిర్మాణపటిమ। ఘటితకమలోదయులమహాకవుల నెంతు.

ఈ క్రింది పద్యములలోఁ గవి కృతిపతియొక్క తాతయగు పొట్టిలింగభూపాలునిని తండ్రియగు లింగభూపాలునిని బహువిధముల వర్ణించియున్నాఁడు—

సీ. ఘనమార్గవర్తనుల్ గానివిరోధుల ఘనమార్గవర్తనల్గాఁగఁ జేసెఁ
గరిదానమహిమంబు గాంచనివిమతుల కరిదానమహిమంబు గాంచఁ జేసె
మిత్రపద్ధతిదప్పి మెలఁగెడువైరుల మిత్రపద్ధతిఁ జెంది మెఱయఁ జేసె
నెలమిఁ బాదము లాశ్రయింపని రిపులను నెలమిఁ బాదము లాశ్రయింప జేసె
ననుచు మెచ్చుచు జయరమా వనజనయన। యాజి నెవ్వాని భుజపీఠి నాశ్రయించె
నతని నుతియింపఁదరమె నహార్యధైర్య। భైరవకురి పొట్టిలింగభూపాలవర్య.

* * * *

సీ. ధరణిరాజులుగాని ధరణిరాజులుగారు దీటుదారక్షమాదివ్యరుచుల
నినకేసరులుగాని యినకేసరులుగారు ప్రతిప్రభావాటోపపటుబలముల
నలనరేంద్రులుగాని నలనరేంద్రులుగారు పురుడు భాసురవచోభోగములను
గోత్రేశ్వరులుగాని గోత్రేశ్వరులుగారు సరి ధైర్యబంధురైశ్వర్యములను
నతని కనిరొన్న ధారుణిపతులు దిశల। వెలసె నెవ్వాఁడు ప్రఖ్యాతి విస్తరిల్ల
నతఁడు చెలువొందె రాయవేశ్యాభుజంగ। జయబిరుదశాలి లింగభూజానిమౌళి.

ఉ. లింగనృపాలపుత్త్రుఁడగు లింగనృపాలుని శుభ్రకీర్తి శా
లింగని శారదాభ్రపటలింగని నాకధునీతరంగసా
లింగనని నీలచేలునిహాలింగని మానస విస్ఫురన్మరా
లింగని పద్మగర్భుని చెలింగని సారె హసించు నెంతయున్.

ఈవఱకుదాహరింపఁబడిన పద్యములచేతనే యితఁడు ప్రౌఢకవియనియు నిరర్గళ కవితాధారగలవాఁడనియుఁ దెలియనయియున్నను శివరహస్యఖండములోని కొన్ని పద్యములఁగూడ నిందుదాహరించుచున్నాను—

సంభవకాండము

ఉ. తేనియఁబాఁకఁ యిచ్చటను దన్నఁగరాఁగదవే మృగిమదం
బీనెలతాలబోదెలిదు నిచ్చట జాజిసుమ్ము కోకిలో
ద్గానము లిందువింటె కలకంఠి యటంచు సఖీజనావళుల్
మానుగ హెచ్చరింప నసమాన మహామహిమాభిరామయై — ఆ. ౧.

మ. పలితస్పృష్టశిరోజములు ద్దనరఁగా బల్జీర్ణతా మేచునన్
వళులున్ ప్రేలఁగఁ గంపమందఁ శిరమున్ వక్త్రంబు నిర్దంతమై
వెలయన్ భూరిజరాతిభాగమున గర్వీభూతుఁడై సారె ప్ర
స్ఖల దంఘ్రిద్వయమొప్ప గద్దదిక మించన్ వృద్ధవిప్రాకృతిన్.— ఆ. ౨.

ఉ. పోయెద నుండెదన్ సమరమా నన్నెదిరించెదనాయధేచ్ఛనే
లా యిటులాడఁ బావకబలంబుఁ జలంబును లావుఁ జేవయున్
వేయివిధంబులం బలుక వేమఱు నాకు జనించు హాసమో
హో యిది చాలుఁజాలు వినుమోరి వచించెద దానవాధమా — ఆ. ౪

నడకుదుటి - రామనకవి.

ఇతఁడు ప్రభులింగలీలను, హరిమీడేస్తవము, ఆత్మానాత్మవివేకచూడామణి అను సంస్కృతగ్రంథములను దెనుఁగునఁ బద్యకావ్యములనుగా రచియించెను. ఇతఁడారువేల నియోగిబ్రాహ్మణుఁడు, ఆపస్తంబసూత్రుఁడు, కౌశికగోత్రుఁడు లక్ష్మీనృసింహుఁడను నామాంతరముగల బుచ్చనామాత్యుని పుత్రుఁడు. ఈకవి ౧౭౨౫వ సంవత్సరమునందు జననమొంది ౧౭౭౭ వ సంవత్సరమున లోకాంతరగతుఁడయ్యెను. ఇతఁడు మొట్టమొదట గోదావరిమండలమునందలి రామచంద్రపురము తాలూకాలోని శహాపుర గ్రామమునకు కరణముగానుండి, పెద్దాపురమునకుఁ జేరువనున్న తిరుపతి గ్రామముయొక్క కరణికమును తద్గ్రామమునందలి భూములును దన యత్తవారివి గాఁగా శహాపుర కరణికమును దన జ్ఞాతులకు వదలివేసి ౧౭౭౩ వ సంవత్సరమున సకుటుంబముగాఁ దిరుపతిగ్రామమునఁ బ్రవేశించెను. ఇతఁడు రచియించిన గ్రంథములలోఁ బ్రభులింగలీల పాల్కురికి సోమనాథుని ద్విపదకావ్యానుసారముగానై దాశ్వాసముల పద్యకావ్యముగా రచియింపబడినది. తక్కినవి రెండును శంక

వ్యులవారి సంస్కృతగ్రంథములనుండి యాంధ్రీకరింపఁబడినవి. ఇందు వివేక
మణి నైదాశ్వాసముల గ్రంథము. ప్రభులింగలీల ౧౫౪౪ వ సంవత్సర
మునందును, హరిమీడేస్తవము ౧౬౪౪ వ సంవత్సరమునందును రచియింపఁ
బడెనని కవివంశమువారు చెప్పుచున్నారు. వివేకచూడామణి శాలివాహనశకము
ర వ సంవత్సరమునందనఁగా సాహణశకము ౧౫౭౧ వ సంవత్సరమున రచి
ంపఁబడినట్లు కవియే గ్రంథమునందీపద్యమునఁ జెప్పుకొనియున్నాఁడు—

౧. శాలివాహనశకమధ్యసాగరగ్ర । హర్షి శశిసంఖ్యవత్సరాగ్య్రవిహితంబు
నగు ప్రజోత్పత్తి వత్సరంబందు మాఘ। పూర్ణిమకు గ్రంథకల్పన పూర్తియయ్యె.

కవిత్వమునం దక్కడక్కడఁ గొన్ని వ్యాకరణవిరుద్ధములైన ప్రయోగము
లు మొత్తముమీఁద శైలి రసవంతమగుచు యున్నది. ఇతని కవిత్వరీతి తెలియుట
యొకొక్కక్క గ్రంథమునుండి రెండేసిపద్యములనిందుదాహరించుచున్నాను—

ప్రభులింగలీల.

నేనుకమాటుపల్కెదను నీవటుచేసి మదిష్టమిచ్చి నీ
దానిఁగఁ జేసికొమ్మనితథప్రథవాక్యుఁడవై చెలంగు కా
దేని భవత్ప్రతిజ్ఞ జగదీశ్వర పొల్లగు దానఁ బాతకం
బే నినుఁ జెందుఁగాని వినుమి ననుఁ బొందఁగలేవు నాపుడున్. — ఆ. ౨.

ఆ విజ్ఞాపనమాలకించి దయతో నాయయ్యహారింటికిన్
దావిచ్చేయ నమాత్యవర్యులు మహాధర్మానుపక్తుల్ శమ
ప్రావీణ్యుల్ బసవన్న చెన్నబసవప్రఖ్యాతనాముల్ దగన్
సేవల్చేయుచు వెంబడింజనిరి తష్టింజెందు భావంబులన్. — ఆ. ౩.

హరిమీళేస్తవము.

శా. దేహాదివ్యతిరిక్తుఁడాత్మయని పేత్తృత్వంబు గైకొన్న నా
త్తే సార్థాత్మక బ్రహ్మమన్ దెలివియున్ దీపించుచున్నన్ ధరన్
దేహులొక్కండను నాసక్తిలేకచెడి రింతేకాక యాత్మత్వధీ
దేహాద్యాకృతినుండు వెండియును సందేహంబు లేకుండఁగన్.

విజ్ఞాన శిఖాస్వరూపు రవివహ్నీందూపలబ్ధిస్థిరన్
భావిద్యున్నిభహృద్విభాంతు నుతిసత్ప్రాకన్ సమస్తాధ్యు సం
సేవద్భక్తినొనర్చి యాత్మగతు నీజీవత్వమం దేమహా
భావుల్చొత్తురొ వాని సంసృతితమోభానున్ హరింగొల్చెదన్.

ఆత్మానాత్మ వివేక చూడామణి.

చ. నియమయమాది యోగపరినిష్ఠిత తత్పరిభావితంబు ధీం
ద్రియ విగతానుబంధితము దివ్యము నిర్వ్యపదేశమార్తిహీన మ
వ్యయ మనవద్యభూతివిషయాగమ మయ్యది యట్టి బ్రహ్మమీ
వయితివి యెందమందరయుమంచు వచించె రఘూద్వహోత్తమా.— ఆ

మ. పుటపాకంబునఁ గాంచనంబతులమై పూర్వద్యుతిం జెందునా
ట్లుటులే ధ్యానముచే గుణత్రయమలత్యాగంబు గాఁగం బరి
స్ఫుట సచ్చిత్సుఖ నిత్య దివ్యనిజసంపూర్ణ ప్రభ౯ బొందు న
త్కుటుఁడై కోవిదుఁడంచుఁ జెప్పె మఱి సీతాదృక్చకోరాబ్జిజా.— ఆ.

అనంతరాజు - జన్నయకవి.

ఇతఁడు రామకథాభిరామమను పదియాశ్వాసముల మహాకావ్య యుంచెను. ఈకవి నియోగిబ్రాహ్మణుఁడు, జన్నపమంత్రిపౌత్రుఁడు, అమ్మయా పుత్రుఁడు. ఇతఁడే కాలమునందుండినవాఁడో తెలియరాలేదుగాని నూఱేండ్ల క్రిందటివాఁడయి యుండవచ్చును. ఈ పుస్తకమునందలి కథ శ్రీరామ పాట దీని నామముచేతనే తెల్లమగుచున్నది. ఈతని కవిత్వము నాతి కఠిన మృదుపదగుంఫితమయి కర్ణరసాయనముగా నున్నది. రామకథాభిరామము రెండుమూడుపద్యము లిందుదాహరింపఁబడుచున్నవి—

చ. శ్రుతులకు భూషణంబులగుచు౯ బరమానుభవంబుగల్గు నీ
శ్రుతులకు నెల్లలోకములఁ జూచిన సామ్యము లేదు మాధురీ
గతుల సుధారసంబు చిలుక౯ ఘనమోహన సుస్వరైకసం
గతుల మహాద్భుతంబు గులుక౯ విలసిల్లెఁ బ్రయోగపారముల్.— ఆ

మ. వికచాంభోరుహచారులోచనకుఁ బర్వెం గాంతిమీఱ౯ లలా
టిక ముక్తాఫలభాసురంబగుచు సూటిం దన్ముఖేందూపచా
రకలాపాచరణంబు పొంకెు ననుపారంజేసు నక్షత్రమా
లికచందంబున నందమై కచతమోలీలాస్థితారాకృతి౯.— ఆ. ౩.

చ. దరముహరించి యాశ్రితవితానముఁ గాచునభేద్యవజ్రపం
జరము విపన్నదీనజనసంఘముఁ బ్రోచుసమీపమేరుభూ
ధరము మహార్తలోక పరితాపమడంచు సుధానిధాన సా
గరము కరంబు రామవిభు కారుణికత్వ మహత్త్వమెన్నఁగ౯.— ఆ.
